జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా
పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 171 | హైదరాబాద్, ఏప్రిల్ 13 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00




## పార్స్ నిర్వహిస్తున్న వినూత్న..
# బహుజన కార్యక్రమం..

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ (అంబేద్కర్ టీవి) ఛానల్ లో రెండవ రోజు "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది" కార్యక్రమం విజయవంతం....**



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో బహుజన నాయకుల చరిత్రలు భావి తరాలకు తెలియజేసే ఉద్దేశ్యం తో మాస్టర్ కీ(అంబేద్కర్ టీవీ) చానల్ లో ప్రారంభమైన వినూత్న బహుజన కార్యక్రమం "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది" కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తెలంగాణ అధ్యక్షుడు కోలా జనార్దన్ అధ్యక్షతన జరిగిన రెండవ రోజు కార్యక్రమంలో స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఐ ఆర్ ఎస్, వి ఆర్ ఎస్ తో పాటు పలువురు అతిధులు పాల్గొన్నారు. రెండవ రోజు కార్యక్రమ విశేషాలిలా ఉన్నాయి...

**విశిష్ట అతిధిగా పాల్గొన్న అరుణోదయ విమలక్క మాట్లాడుతూ ...**

సమ సమాజ స్థాపనకు కలలు గన్న వ్యక్తులను స్మరించుకోవాలన్నారు.వారి బాటలో నడవాలని, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. వెలివాడలు ఊరు వాడలు గా మారాలన్నారు. వివక్ష కు గురవుతున్న అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తాను ఆటగా, పాటగా,మాటగా ఎల్లప్పు డూ ముందుంటానన్నారు. అరుణోదయ సంస్థ (మిగతా 2లో..)

## తెలంగాణలో పండిన మొత్తం..
# ధాన్యం మేమే కొంటాం
## ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్ : తెలంగాణ రైతులకు సీఎం కేసీఆర్ గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం ధాన్యం కొనకున్నా దిగులుపడాల్సిన పనిలేదని, రైతుల పక్షాన తామున్నామని తెలియజేశారు సీఎం కేసీఆర్. గతంలో మీ బ్యాంకులో ఎట్లయితే డబ్బులు వచ్చినయో.. అట్లనే ఇప్పుడు మీ ఖాతాలోకే డబ్బులు వస్తయి. ఎవరిని నమ్ముకుని, దళారులకు అమ్ముకోవద్దు. ఒక్క గింజపోకుండా మొత్తం మేమే కొనుగోలు చేస్తాం. 1960 రూపాయల మద్దతు ధర ఇస్తాం అని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు. రేపటి నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేయనున్నట్టు ప్రకటించారు కేసీఆర్.



**తెలంగాణలో ఆరు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీలకు కేబినెట్ ఆమోదం**

తెలంగాణ రాష్ట్రంలో మరో ఆరు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ప్రగతి భవన్‌లో కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కావేరి అగ్రికల్చర్ యూనివర్సిటీకి ఆమోదం లభించిందన్నారు. దీంతోపాటు అమిటీ, సీఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) , గురునానక్, నిప్‌మర్, ఎంఎన్ఆర్ యూనిర్సిటీల ఏర్పాటుకు అనుమతిస్తున్నట్లు తెలిపారు.ఇందుకు సంబంధించిన జీవోలు, విధివిధానాలను సంబంధిత మంత్రులే చూసుకుంటారని చెప్పారు. అలాగే, ఫార్మా యూనివర్సిటీని తక్షణమే అమల్లోకి తీసుకురావాలని కేబినెట్ నిర్ణయించిందని సీఎం తెలిపారు. ఇటీవల మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటనలో భాగంగా అనేక కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకొచ్చాయని సీఎం కేసీఆర్ వివరించారు.

# జీవో నెంబర్ 111 ఎత్తివేత



హైదరాబాద్ :హైదరాబాద్ చుట్టపక్కల అభివృద్ధికి గొడ్డలిపెట్టులా మారిన జీవో 111ను ఎత్తివేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. హైదరాబాద్ మహానగరానికి అత్యంత చేరువలో ఉన్నా భూములను వ్యవసాయేతర కార్యకలాపాలకు వినియోగించుకునేందుకు అనుమతిలేక ఇబ్బందిపడుతున్న ఆయా గ్రామాల ప్రజల కళ్లల్లో సంతోషం నింపింది. తెలంగాణ సర్కారు 111 జీవో ఎత్తివేస్తున్న నేపథ్యంలో ఈ జీవో ఏంటి..? దీంతో ఎవరికి లాభం? అనే విషయాలను తెలుసుకుందాం. హైదరాబాద్ నగరానికి తాగు నీరు అందించేందుకు నిజాం పాలకుల హయాంలో జంట జలశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లను నిర్మించారు. చాలా ఏళ్లవరకు ఈ జలాశయాలే హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చాయి. కాగా, ఈ జలాశయాలను కలుషితం, కబ్జా కాకుండా కాపాడుకునేందుకు 1996లో అప్పటి సర్కారు జీవో 111 తీసుకొచ్చింది. ఈ జీవో కారణంగా సికింద్రాబాద్ వైపు కంటోన్మెంట్ ప్రాంతం, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పరిధిలో అభివృద్ధి విస్తరణకు, వికేంద్రీకరణకు ఆటంకం కలుగుతున్నది.ప్రస్తుతం నగర తాగునీటి అవసరాలు గండిపేట, హిమాయత్ సాగర్‌పై ఆధారపడి లేవు. కృష్ణా, గోదావరి జలాల ద్వారా నగర ప్రజల తాగునీటి అవసరాలు తీరుతున్నాయి. ఈ నేపథ్యంలో 111 జీవో ఉద్దేశ్యం సంబద్ధతను కోల్పోయింది. ఎంతో కాలంగా 111 జీవో పరిధిలోని ప్రాంతాల ప్రజలు చేస్తున్న విన్నపాన్ని సానుభూతితో అర్థం చేసుకున్న కేబినేట్ 111 జీవోను రద్దు చేయాలని నిర్ణయించింది.అదే సమయంలో గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాల పరిరక్షణ విషయంలోనూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని కేబినేట్ నిర్ణయించింది. ఈ రెండు జలాశయాలను కాళేశ్వరం జలాలతో అనుసంధానం చేసే పనులు వేగంగా నడుస్తున్నాయి. ఈ జలాశయాల ద్వారా తాగునీటి సరఫరా కోసం ఏర్పడి ఉన్న ప్రస్తుత వ్యవస్థను నగరంలో పచ్చదనం పెంపొందింపజేసే నీటి సరఫరాకు ఉపయోగించుకోవాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. మూసీ సుందరీకరణ పెద్ద ఎత్తున జరుగుతున్న నేపథ్యంలో ఈ జలాశయాల ద్వారా నీటిని మూసీలోకి వదిలేందుకు తగిన పథకం గతంలోనే రూపొందింది. నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.
(మిగతా 2లో..)



## కిన్నెర లింగు కన్నుమూత

ఆదిలాబాద్: ప్రముఖ పన్నేండు మేట్ల కిన్నెర కళాకారుడు కుమ్రం లింగు అనారోగ్యంతో ఆదిలాబాద్ జిల్లా చించూట్‌లో కన్నుమూశారు. తెలంగాణలో ఎకైక పన్నెండు మేట్ల కిక్రీ కళకారుడు లింగు. గిరిజన కళాకారుడైన లింగు పన్నేండు మేట్ల కిక్రీ వాయిస్తూ ఎన్నో కళా ప్రదర్శనలు ఇచ్చారు. కిక్రీ కళతో వివిధ అవార్డులు పోందారు. కుమ్రం లింగు మృతిపై అదివాసీ గిరిజన సంఘాలు తీవ్ర సంతాపం ప్రకటించాయి.

## ఈ ఘటన కేసీఆర్ రాక్షస పాలనకు నిదర్శనం: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: టీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కరీంనగర్ డీసీసీ చీఫ్ సత్యనారాయణపై పోలీసుల దాడి దుర్మార్గమన్నారు.రైతుల పక్షాన పోరాటం చేస్తున్న వారిపై దాడులు చేయించడం..కేసీఆర్ రాక్షస పాలనకు నిదర్శనమని చెప్పారు. అధికారం శాశ్వతం కాదు..ఈ దారుణాలకు మూల్యం చెల్లించుకోక తప్పదని ట్విట్టర్ వేదికగా రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

## కేంద్రంపై కేసీఆర్ విషప్రచారం: కిషన్‌రెడ్డి



ఢిల్లీ: కేసీఆర్ కుటుంబం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.."రైతుల కోసం కాదు..రాజకీయం కోసమే కేసీఆర్ ధర్నాలు... ముద్దుల కొడుకు కేటీఆర్ కోసమే కేసీఆర్ దీక్షలు.కేసీఆర్ కుటుంబానికి ఒక విధానం, దేశానికి ఒక విధానం ఉండదు.తెలంగాణ రైతుల కోసం కేంద్రం రూ.3400 కోట్లు ఖర్చు చేసింది.ఎరువులపై ఒక్క రూపాయి కూడా పెరగదు. కేంద్రంపై సీఎం కేసీఆర్ విషప్రచారం చేస్తున్నారు.వడ్ల విషయంలో లేని సమస్యను ఉన్నట్టుగా ప్రచారం చేస్తున్నారు.బాయిల్డ్ రైస్ ఇవ్వబోమని రాసిచ్చిన మాట నిజంకాదా?.చివరి గింజ వరకు కొంటామని ఇప్పటికే కేంద్రం చెప్పింది.ఉచితంగా ఎరువులిస్తామన్న కేసీఆర్.. ఇప్పటికీ ఇవ్వలేదు" అని కిషన్‌రెడ్డి తెలిపారు.



పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినూత్న ప్రోగ్రాం

మీలో ఎవరు లెజెండ్ బహుజన్ — ప్రశ్న మాది – లక్ష మీది

1.బహుజన సంఘసంస్కర్తలు, సామాజిక తత్వవేత్తలు సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసిన మహానుభావుల చరిత్రలను పాఠ్యపుస్తకాలనుంచి తీసివేసి వారి చరిత్రను మరుగున పెడుతున్న సందర్భంలో వారి చరిత్ర ప్రపంచానికి తెలియపర్చడం.
2.నవతరానికి వారి చరిత్ర స్ఫూర్తిదాయకం కావాలని మరియు రాజకీయంగా మరియు భావితరాలకు స్ఫూర్తిదాతలుగా ఎదగడానికి
3.నిజాలు తెలియపరచి అబద్దాలకు అడ్డుకట్ట వేయడానికి

**FROM 11-04-2022 to 14-04-2022 Programme Schedule**

11-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 12.00 PM About Inaugural Session
12.00 to 2.00 PM TV Show Entertainments
(4 Legendary Members )
2.00 to 3.00 PM Lunch
3.00 to 5.00 PM Show Interview
(4 Legendary Members )

12-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 12.30 PM
Discussion on Bahujana Wadam (1&2)
1. ఈ దేశ అభివృద్ధికి బహుజనవాదం అవసరమా? లేదా?
2. 75 సంవత్సరాలు స్వతంత్ర భారత దేశంలో బహుజనులు అభివృద్ధి చెందలేదు అంటే కారణం నాయకులా? బహుజనులా?
12.30 to 2.00PM TV Show Interview
(2 Legendary Members )
2.00 to 3.00 PM Lunch
3.00 to 5.00 PM TV Show Interviews
(4 Legendary Members )

13-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 1.30 PM
(4 Legendary Members )
TV Show Interviews
1.30 to 2.30 PM Lunch
2.30 to 5.00 PM TV Show Interviews
(5 Legendary Members )

14-4-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 1.30 PM Discussion on(2)
1.ఎంతో మంది మేధావులు ఉన్న భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌నే రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్‌గా ఎందుకు ఎన్నుకున్నారు?
1.30 to 2.30 PM Lunch
2.30 to 4.30 PM Discussion on(2)
2.రాజ్యాంగ రచన కమిటీలో 7 సభ్యుల ఉన్నప్పటికీ అంబేద్కర్ ఒక్కరికే ఎందుకు గుర్తింపు వచ్చింది.
4.30 to 5.30 Pm Discussion on (3)
వైస్రాయి కమిటీ సభ్యుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సంస్కరణలు ఏమిటీ?

## పార్స్ నిర్వహిస్తున్న వినూత్న..

# బహుజన కార్యక్రమం..



(మొదటి పేజీ తరువాయి)

అణగారిన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.తన తల్లిదండ్రుల స్ఫూర్తితో పోరాటాలలో,ఉద్యమాలలో భాగమయ్యానని తెలిపారు. పాటంటే తనకు చాలా ఇష్టమని,వరి నాట్లు వేస్తున్న వారితో పాటలు పాడటంతో తన గానం మొదలైందని, ఆ పాటే తన ఈ స్థాయి కి కారణమన్నారు.

మరో అతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో పనిచేసిన శంకర్ పాల్గొన్నారు.ఆయన హైదరాబాద్ బజార్ ఘాట్ గోకుల్ నగర్ వాసి,గోకుల్ నగర్ రాత్రి పాఠశాల లో చదువుకునే వాడినని,అంబేద్కర్ సిద్ధాంతం తో బహుజన ఉద్యమం లోకి వచ్చానని వివరించారు.ఈ సందర్భంగా ఆయన పలు బహుజన నాయకుల పై వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

ఎస్ సి కార్పొరేషన్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేసి రిటైరైన ఇల్లందు వాసి డి.సర్వయ్య అతిథిగా పాల్గొనగా అడిగిన ప్రశ్నలన్నింటికి ఆయన సమాధానాలు చెప్పడం విశేషం.తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి కి చెందిన డాక్టర్ ఓ.నాగేశ్వరరావు అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలుగు మీడియం లొనే తాను చిన్నప్పుడు విద్యాభ్యాసం చేశానని,వ్యవసాయ కూలీలు గా పనిచేసిన తన తల్లిదండ్రులు కష్టపడి తనను మెడిసిన్ చదించారన్నారు.ఈ కార్యక్రమంలో అతిథులు గా కోలా జనార్ధన్, డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు,ఓ.నాగేశ్వరరావు, కేకే రాజా,గొల్లపల్లి దయానంద్, డాక్టర్ వినోద్,ప్రొఫెసర్ పి.చంద్రు నాయక్,కుసుమ భోగరాజు, శ్రీ ప్రకాష్, అడ్వకేట్ సామ్రాట్ ,గాలి వినోద్ కుమార్, ఐ ఎఫ్ ఎస్ , ఎస్ .ఆంజనేయ రెడ్డి రిటైర్డ్ ఐపీఎస్, కే కే రాజా తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ కీ ( అంబేద్కర్ టీవీ) టీవీ ఛానల్ ను శాటిలైట్ ఛానల్ గా మార్చటానికి మద్దతు పలికిన నేరేళ్ల కోటేశ్వరరావు కుటుంబం



హైదరాబాద్12 ఏప్రిల్(ప్రజాపాలన ప్రతినిధి) :దేశంలో ఇన్ని మాధ్యమాలు ఉన్నా దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయులు,మార్గదర్శకులు పూలే,అంబేద్కర్, గౌతమ బుద్ధుడిని ఏ ఒక్క మాధ్యమంలో ప్రదర్శించడం లేదని,బహుజన రాజ్యాధికారం కొరకు నిరంతరం శ్రమించిన బహుజన ఆరాధ్యులు పూలే,అంబేద్కర్, గౌతమ బుద్ధుడిని తమ ఛానల్ లోగో గా చేసుకుని స్క్రీన్ పై 24 X 7 గంటల పాటు ప్రదర్శిస్తూ, బహుజనులను ఏకతాటిపైకి తెచ్చి,బహుజనాభివృద్ధికి కృషి చేస్తూ తద్వారా బహుజన రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యం తో ప్రారంభమైన మాస్టర్ కీ( అంబేద్కర్ టీవీ) టీవీ ఛానల్ లో బహుజనులందరూ కనీసం 10,000/- రూపాయల తో ( షేర్ ముఖ విలువ 1000/-) భాగస్వాములు కావాలన్న స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల కటికల శివ భాగ్యారావు IRS vrs పిలుపుకు బహుజనుల నుండి భారీ స్పందన లభిస్తూనే ఉంది. ఈ క్రమంలో బహుజన నాయకుడు,టెలికాం మాజీ డిజిఎం నేరేళ్ల కోటేశ్వరరావు 34 లక్షల విలువైన మాస్టర్ కీ( అంబేద్కర్ టీవీ) టీవీ ఛానల్ షేర్లు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా శివ భాగ్యారావు మరియు డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు(ప్రిన్సిపాల్ డెంటల్ కాలేజ్) నేరేళ్ల కోటేశ్వరరావు ను అభినందించారు. ఈ సందర్భంగా బహుజనులందరూ కోటేశ్వరరావును స్ఫూర్తి గా తీసుకుని కనీసం పదివేల రూపాయల షేర్లు కొని మాస్టర్ కీ (అంబేద్కర్ టీవీ) టీవీ ఛానల్ లో భాగస్వాములై మన సంస్థలను మనమే నిర్మించుకోవాలని కోరారు.

## గౌరవ డాక్టరేట్ పొందిన మద్దెల శివకుమార్ ను సత్కరించి అభినందించిన సింగరేణి జనరల్ మేనేజర్( పర్సనల్) అందెల ఆనందరావు



భద్రాద్రి, కొత్తగూడెం : బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ మద్దెల శివకుమార్ దళిత జాతికే కాదు తెలంగాణ రాష్ట్రాని కే గర్వకారణం సింగరేణి జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు! మంచితనం మానవత్వం వినయం విధేయత సేవాదృక్పథం అత్యున్నతమైన విద్య మర్యాద సంస్కారం కలబోసి అందరూ సంతోషంగా సమానంగా జీవించాలి అనే దృక్పథం కలిగి అన్ని రంగాలలో విశిష్టమైన నైపుణ్యాన్ని సంపాదించిఎన్నో వ్యయప్రయాసలకోర్చి కష్టపడిఆ చెమట చుక్కలనే సెంటు చుక్కలుగా మార్చుకుని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ఆలోచనలను నిరంతరం అమలు పరుస్తూయ PAY BACK TO THE SOCIETY అన్న అంబేద్కర్ గారి పిలుపునకు కట్టుబడితన జీవితంలో అన్వయించుకుని అమలు పరుస్తూ అందరికీ మార్గదర్శకంగా ఉన్నటువంటి డాక్టర్ మద్దెల శివ కుమార్యావత్ దళిత జాతికే కాకుండా మన తెలంగాణ రాష్ట్రానికే ఎంతో గర్వకారణమని సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ ( పర్సనల్ అండ్ ఐ ఆర్ పి ఎం) అందెల ఆనందరావుఉద్ఘాటించారు11 04 2022 నాడు ఇటీవల ప్రతిష్టాత్మక అమెరికన్ యూనివర్సిటీ లచే గౌరవ డాక్టరేట్ పొందినటువంటి తనకు అత్యంత ఆత్మీయ సోదరుడైన డాక్టర్ మద్దెల శివకుమార్ ను సింగరేణి హెడ్ ఆఫీస్ లోని తన చాంబర్లో ఆనందరావు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారుఈ సందర్భంగా శ్రీ ఆనందరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా

డాక్టర్ మద్దెల శివకుమార్ కళా రంగం సాహిత్య రంగం సాంస్కృతిక రంగం విద్యారంగం దళిత రంగం ఆధ్యాత్మిక రంగం సామాజిక సేవా రంగాలలోస్వప్రయోజనాన్ని ఆశించకుండా తన సొంత ఖర్చులతో కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ఎన్నో మెగా కార్యక్రమాలను నిర్వహించినాడు అని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కూడా క్రియాశీలక పాత్ర వహించాడు అని ఇంతటి విశిష్ట సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మక అమెరికన్ యూనివర్సిటీలు మద్దెల ను గౌరవ డాక్టరేట్ తో సత్కరించడం ఇది మద్దెల ప్రతిభకు కట్టిన పట్టాభిషేకం అని శ్రీ ఆనందరావు అభివర్ణించారు. ఈ సందర్భంగా డాక్టర్ మద్దెల శివకుమార్ స్పందిస్తూ అంకితభావం కృషి దీక్ష దక్షతలు కఠోర పరిశ్రమ లతో సింగరేణిలో సామాన్య స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి జనరల్ మేనేజర్ లాంటి అత్యున్నత స్థాయిని అధిష్టించిన అత్యంత ఆత్మీయులైన అన్న అంబేద్కరిజం ని అవ పాసన పట్టి అనునిత్యంబాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాల సాధన కోసం సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం పాటుపడుతున్న అన్నయ్య శ్రీ ఆనంద రావు గారి చేతుల మీదుగా ఈ సత్కారాన్ని అభినందనలు పొందడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని మద్దెల సంతోషాన్ని హర్షాన్ని వ్యక్తపరిచారు ఈ సందర్భంగా మద్దెల అందరికీ స్వీట్లు పంచిపెట్టారు ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో జిఎం శ్రీ ఆనందరావు డాక్టర్ మద్దెల శివ కుమార్ లతో బాటు కమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## జీవో నెంబర్ 111 ఎత్తివేత

**(మొదటి పేజీ తరువాయి)** ఈ విధంగా ఈ రెండు జలాశయాలు ఉపయోగంలోఉంటాయి. మూసీ సుందరీకరణతో నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుంది. నగర పర్యావరణం మెరుగుపడుతుంది. 11 వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ రెండు జలాశయాలు కాలుష్యం కాటుకు గురికాకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ మురుగునీటి పారుదల నిర్మాణాలను వెంటనే చేయాలని, ఇతర పథకాలను రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం చీఫ్ సెక్రటరీగారి అధ్యక్షతన, పురపాలక శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ భాగస్వామ్యంతో కమిటీని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఈ కమిటీ ద్వారా రెండు జలాశయాల పరిరక్షణ కోసం నియమ,నిబంధనలు, ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ రెండు జలాశయాలలోనూ మూసీ, ఈసా నదులలోనూ కాలుష్య జలాలు చేరడానికి వీలు లేకుండా కొత్త జీవోను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆమోదం ద్వారా రూపొందించాలని ముఖ్యమంత్రి కమిటీని ఆదేశించారు.

**జీవో 111 ఎత్తేస్తే ఎవరికి లాభం?**

జీవో 111 కిందికి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ పరిధిలోని 84 గ్రామాలు వస్తాయి. ఇదంతా బయో కన్జర్వేషన్ జోన్‌గా ఉంది. ఈ ప్రాంత విస్తీర్ణం 538 చదరపు కిలోమీటర్లు. అంటే ఇది దాదాపు జీహెచ్ఎంసీ విస్తీర్ణానికి సమానం. ఈ 84 గ్రామాల్లోని 1 లక్షా 32 వేల ఎకరాల భూములున్నాయి. నగరానికి చేరువలో మరో భాగ్యనగరం పట్టేంత విస్తీర్ణంలో భూములున్నా అలాంటి భూముల్లో వ్యవసాయేతర కార్యకలాపాలు చేపట్టడంపై జీవో 111 ప్రకారం ఆంక్షలున్నాయి. ఇక్కడ వ్యవసాయేతర కార్యకలపాలపై నిషేధం ఉంది.దీంతో ఇక్కడ అభివృద్ధికి అడ్డుకట్టపడింది. ఆయా గ్రామాల ప్రజలు మహానగరానికి దగ్గర ఉన్నా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయామని మనవేదన చెందుతున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని కేబినెట్ జీవో 111 ఎత్తివేతకు ఆమోదం తెలిపింది.

# నేటి నుండి ప్రాణహిత పుష్కరాలు ప్రారంభం

### పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లు పరిశీలించి న జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి





మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 12, ప్రజాపాలన :జిల్లాలో ఈ నెల 13 నుండి 24వ తేదీ వరకు 12 రోజుల పాటు జరుగనున్న ప్రాణహిత పుష్కరాల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. మంగళవారం జిల్లాలోని కోటపల్లి మండలం అర్జునగుట్ట, వేమనపల్లి మండలం వేమన పల్లి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పుష్కరఘాట్లను జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాణహిత పుష్కరాలు ఈ నెల 13వ తేదీ సాయంత్రం గం? 3.50 ని?లకు ప్రారంభమవుతాయని, నిర్వహణలో భాగంగా పుష్కరఘాట్లకు వెళ్ళేందుకు అంతర్గత రహదారులు, అప్రోచోడ్ల పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. భక్తులకు దారి తెలిసే విధంగా సూచిక బోర్డులు, వాహనాలు నిలిపేందుకు స్థలం, పిండ ప్రధాన స్థానం, చలువ పందిర్లు, ఘాట్లలో నది లోతుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి భక్తులు వెళ్ళకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నదిలో దిగి స్నానం చేయలేని వృద్ధులు, దివ్యాంగుల కొరకు షవర్లు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ఘాట్ల వద్ద తాత్కాలిక గదులు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులకు త్రాగునీరు, చలివేంద్రాలు, నీడ కొరకు టెంట్లు, విద్యుద్దీపాలు ఏర్పాట్లు పూర్తయ్యాయని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండటంతో పాటు అవసరమైన మందులను శిబిరంలో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కర ఏర్పాట్లు, నిర్వహణలో ఆయా శాఖలకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న మండల అధికారి వేణు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి**

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని, రాష్ట్ర స్థాయిలో ఈ నెల 3, 4 తేదీలలో హైదరాబాద్ లో నిర్వహించిన స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్-2021 గ్రాండ్ ఫినాలే కార్యక్రమంలో జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి ఉత్తమ స్థానంలో నిలువడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్తో కలిసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రాండ్ ఫినాలే కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 11 వేల 600 ప్రాజెక్టులు పాల్గొనగా ఉత్తమంగా ఉన్న 20 ప్రాజెక్టులు గ్రాండ్ ఫినాలేకు ఎంపికయ్యాయని, ఇందులో మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గనూర్ విద్యార్థులచే తయారు చేయబడిన హీట్ ఆన్ మైజ్ (మొక్కజొన్నలను కాల్చే సులభ పరికరం) రాష్ట్ర స్థాయిలో 4వ స్థానం కైవసం చేసుకొని 1 లక్షా 50 వేల నగదు బహుమతితో పాటు మంత్రి వర్యులు కె.తారకరామారావు, సబితా ఇంద్రా రెడ్డి లచే అభినందనలు పొందడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, సెక్టోరల్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు గాయత్రి, గైడ్ టీచర్ వేణుగోపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**ఓటర్ల జాబితా స్పష్టంగా తయారు చేయాలి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్లు, వార్డు సభ్యులు, ఎం.పి.టి.సి.లు, జెడ్.పి.టి.సి.ల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యం లో ఆయా సంబంధిత పరిధిలోని ఓటర్ల జాబితాను ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయం లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తొ కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 367 వార్డులు, 2 ఎం.పి.టి.సి. స్థానాల కు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 2011 జనాభా లెక్కలను అనుసరించి పూర్తి స్థాయి వివరాలతో ఓటరు జాబితా తయారు చేయాలని కోరారు. అదేవిధంగా రిజర్వేషన్లకు సంబంధించిన జాబితాను వేర్వేరుగా తయారు చేయాలని తెలిపారు. ఈ నెల 13న మండలాల స్థాయిలో ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ సర్కార్ పై సీఎల్పీ నేత భట్టి మండిపాటు






బోనకల్, ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్రంలో రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేయాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేయడం చేతకాదని చేతులెత్తేసి ధర్నాలు చేయడం సరికాదని, పరిపాలన చేయడం చేత కాకుంటే దిగిపోవాలని టిఆర్ఎస్ సర్కార్ పై భట్టి మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర 18వ రోజు బోనకల్ మండలం గార్లపాడు, లక్ష్మీపురం, గోవిందాపురం, పెద్ద బీరవల్లి, జానకీపురం గ్రామాల్లో పీపుల్స్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలలో భట్టి మాట్లాడుతూ ధాన్యం కొనడం టీఆర్ఎస్ కు చేతకాదని దిగిపోతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సమర్థవంతమైన పరిపాలన చేసి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో కొనుగోలు చేయకపోవడం వివక్షతకు నిదర్శనమని పేర్కొన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం కూడా అంతర్భాగం అనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం మర్చిపోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల ప్రదర్శించే వివక్షత వల్ల జాతి సమైక్యతకు విఘాతం కలుగుతుందని హెచ్చరించారు. కేంద్రం చూపించే వివక్ష జాతి విచ్ఛిన్నానికి దారి తీసే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్రం ధాన్యం కొంటదా? లేదా? తర్వాత తేల్చుకోవాలని, రైతులను ఆందోళనకు గురి చేయకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని కోరారు. ఇప్పటికే నకిలీ విత్తనాలతో సరైన దిగుబడి రాక ఆందోళన చెందుతున్న రైతాంగానికి మద్దతు ధర కూడా కరువై, ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు మానసిక స్థైర్యం కోల్పోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. రైతులు మానసిక స్థైర్యం కోల్పోయిన తర్వాత జరిగే నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటన చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా రైతులను ఏకంచేసి రైతు ఉద్యమాన్ని నిర్మిస్తామని వెల్లడించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమస్ఫూర్తితో వరి ధాన్యం కొనుగోలు చేసేంత వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచుతామని తెలిపారు. నవభారత నిర్మాత ప్రధాని నెహ్రూ అనేక ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా నిర్మించారని,వాటి ద్వారా పారే నీటితో పండించిన ధాన్యంతో గత 75 సంవత్సరాలుగా దేశంలో ఆకలి చావులు లేకుండా ఉన్న విషయాన్ని ఇప్పటి పాలకులు మర్చిపోవద్దని సూచించారు. తినటానికి తిండి లేక ఆకలి చావులతో అలమటించచిన దేశంలో ఇప్పుడు ఆహారధాన్యాలను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారతదేశం ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే కారణమన్నారు. పంటలు పండించడం రైతుల హక్కు అని, రైతులు పండించిన పంటలను కొనాల్సి బాధ్యత సర్కారుదని స్పష్టం చేశారు. కొనుగోలు బాధ్యతలు విస్మరించి రాజకీయ అవసరాల కోసం రైతుల జీవితాలతో చెలగాటం ఆడటం మానుకోవాలన్నారు.

రేషన్ ఇవ్వడం ఎట్లా బంద్ చేస్తారు

వృద్ధుల చేతివేళ్ళపై ఉన్న గీతలు అరిగిపోయి బయోమెట్రిక్ లో చూపించుకుంటే రేషన్ బియ్యం ఇవ్వడం ఎలా బందు చేస్తారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బోనకల్ మండలం లక్ష్మీపురంలో చాలామంది వృద్ధులు మూడు నెలలుగా రేషన్ బియ్యం ఇవ్వడంలేదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ముందు గోడు వెళ్లబోసుకున్నారు. వారి సమస్యను సావధానంగా ఆలకించిన సీఎల్పీ నేత సంబంధిత అధికారులకు ఫోన్ చేసి క్లాస్ ఇచ్చారు. బయోమెట్రిక్ లో వాళ్ల వేలిముద్రలు పడకుంటే ప్రత్యామ్నాయంగా బియ్యం పంపిణీ చేయాల్సిన విషయాన్ని విస్మరించి బందు చేయడం తగదన్నారు. వెంటనే గ్రామంలో ఇలాంటి సమస్యతో ఇబ్బంది పడుతున్న వయోవృద్ధులకు రేషన్ బియ్యం ప్రతినెల పంపిణీ చేసేందుకు ప్రత్యేక అధికారిని కేటాయించాలని ఆదేశించారు.

మొక్కజొన్న రైతుల సమస్యలు తెలుసుకున్న విక్రమార్క

గార్లపాడు నుంచి లక్ష్మీపురంకు పాదయాత్ర వస్తుండగా మార్గమధ్యంలో మొక్కజొన్న రైతులు హార్వెస్టర్ సహాయంతో మిల్లింగ్ చేస్తుండగా అక్కడికి వెళ్లి రైతుల సమస్యలను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మార్కెట్లో మొక్కజొన్న కు ఉన్న మద్దతు ధర, పెట్టుబడి, దిగుబడి వివరాలను తెలుసుకున్నారు. అక్కడ పనిచేస్తున్న వ్యవసాయ కూలీలతో మాట్లాడి వారి వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండుటెండ లో పనిచేస్తున్న తమకు కూలి గిట్టుబాటు కావడం లేదని పలువురు వాపోయారు. మరికొందరు తమకు ఉండడానికి ఇల్లు లేదని, రేషన్ కార్డు ఇవ్వడం లేదని, పింఛన్ రాకపోవడం తో నే వృద్ధాప్యంలో కూడా ఎండలో పని చేయడానికి వచ్చానని లక్ష్మి తన ఆవేదనను వెల్లడించింది. మీ అందరి సమస్యలను పరిష్కరించాలనే బాధ్యత ప్రతిపక్ష నాయకుడిగా తనపైన ఉండటంతో మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర చేస్తు న్నానని వివరించారు. పాదయాత్రలో తెలుసుకున్న సమస్యలు ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారానికి ప్రజల గొంతుక అసెంబ్లీలో ప్రస్తావిస్తానని వారికి భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రగతి భవన్ గేటు బద్దలు కొడదామన్నారు. అదేవిధంగా బోనకల్ మేజర్ కాలువ కలకోట మైనర్ కాలువ తీరుతెన్నులను పరిశీలించారు.

## ఉచిత శిక్షణ కోసం నిర్వహించనున్న వ్రాతపరీక్షకు నకాలంలో హాజరు కావాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 12, ప్రజాపాలన :ప్రభుత్వం నిర్వహించనున్న ఉద్యోగాల ఖాళీల భర్తీ కోసం జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా 200 మంది చొప్పున ఉచిత శిక్షణ కోసం నిర్వహించనున్న వ్రాత పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం 2 గం॥ల నుండి 3.30 గం॥ల వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగా రావలసి ఉంటుందని, మొబైల్ ఫోన్లు అనుమతించబడవని, పరీక్ష ప్యాడ్, పెన్ను తప్పనిసరిగా తీసుకురావాలని ఉంటుందని తెలిపారు.

## ఇటిక్యాల పోడు రైతుల సమస్యలు పరిష్కరించాలి

**సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 12 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలోని సిర్పూర్ (టి) మండలం ఇటిక్యాల పహాడ్ పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ మాట్లాడుతూ పోడు రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని సిపిఎం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కుశన రాజన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు అల్లూరి లోకేష్, గోడిశెల కార్తీక్, రైతులు భీమ్రావు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ బండ్లను థర్డ్ పార్ట్ కాంట్రాక్టర్లకు అప్పగించ వద్దు



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 12 (ప్రజాపాలన, ప్రతినిధి) : గ్రామపంచాయతీలో చెత్త సేకరణ (స్వచ్ఛ) ఆటోలను థర్డ్ పార్ట్ కాంట్రాక్టర్లకు అప్పగించ రాదని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, ముంజం ఆనంద్ కుమార్, మన్యం శ్రీనివాస్, లు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో చెత్త సేకరణ ఆటోలను థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లకు టెండర్లు ఇవ్వరాదని వ్యతిరేకిస్తున్నామన్నారు. చెత్త సేకరణ పన్ను ఒక్కొక్క ఇంటికి నుండి రూ 30 ల చొప్పున చేసి ఆసిఫాబాద్ ప్రజలపై భారాన్ని వేసే నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. అర్హులైన కార్మికులకు చెత్త సేకరణ ఆటోడ్రైవర్ గా నియమించాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు. తదితర సమస్యలను పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, శ్రీకాంత్, బాబురావు, శశికళ, లక్ష్మి, సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో చిరుధాన్యాల సాగుకు ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 12 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో చిరుధాన్యాల సాగు, వినియోగంను ప్రోత్సహించే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనం లో జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి తో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిరుధాన్యాలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించడంతో పాటు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి టీచర్లు వారి పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి చిరుధాన్యాల వినియోగం, ఫుడ్ ఫెస్టివల్ గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులకు చిరుధాన్యాలతో లభించే పోషకాల పై వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సావిత్రి, వైద్యాధికారి మనోహర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఇనుప నిచ్చెన ఏర్పాట్లను పరిశీలించిన సింగరేణి జిఎం




భద్రాద్రి కొత్తగూడెం, ప్రజాపాలన ప్రతినిధి : పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని ప్రథమ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇనుప నిచ్చెన ను అమర్చే ఏర్పాట్లను పరిశీలించిన సింగరేణి జిఎం శ్రీ అందెల ఆనందరావుభారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మద్దెల శివకుమార్ సింగరేణి ఎస్ సి అసోసియేషన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులుఅంతోటి నాగేశ్వరరావుఈ సందర్భంగా డాక్టర్ మద్దెల మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఈ ఐరన్ లాడర్ తుప్పు పట్టి అవసాన దశకు చేరి శిథిలావస్థకు చేరిందని అది ఎప్పుడు విరిగిపోతుంది అని క్షణ క్షణం భయం భయం గా ఉండేదని ఈ సమస్యను దళిత సంఘాలన్నీ కలిసి తమ ఆధ్వర్యంలోసింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్శ్రీ అందెల ఆనంద్ రావు కు వినతిపత్రం సమర్పించగా వారు వెంటనే స్పందించిసింగరేణి యాజమాన్యం ని ఒప్పించిఈ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వరకు నూతన ఐరన్ లాడర్ ను ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప సౌజన్యం తో కూడిన పని అనిశ్రీ అందెల ఆనంద రావు గారికి మరియు సింగరేణి యాజమాన్యానికియావత్ దళిత జాతి రుణపడి ఉంటుందని వారికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారుజిఎం శ్రీ ఆనందరావు మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఆ విగ్రహ ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారుఈ కార్యక్రమంలో జిఎం శ్రీ అందెల ఆనందరావు డాక్టర్ మద్దెల శివ కుమార్అంతోటి నాగేశ్వరరావు భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు సుమన్ కిరణ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మి , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థపకురాలు, SPECT చైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమనందకుమార్, అంబేద్కర్సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |
| 9.నాగేంద్ర నాయక్, PARS కడప,రాజంపేట ఇంజనీర్స్ విభాగం సెక్రటరీ | Rs 1,000/- |
| 10.సీలం విద్యాసాగర్, సెక్రెటరీ & కారెస్పాండెంట్ ఎస్టీ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజ్ చీరాల | Rs 1,000/- |
| 11.కాగిత సుందర దాస్ టీచర్ స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 13, ఏప్రిల్ 2022

# సమాఖ్య స్ఫూర్తికి సమాధి

దేశపాలన సమాఖ్య స్ఫూర్తితో నడుస్తుందా? తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు రూపొందించిన గణతంత్ర దినోత్సవ శకటాలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఇది, బీజేపీయేతర పార్టీల పాలనలో ఉన్న ఆ రాష్ట్రాలపై కేంద్రం దాడిగానే ప్రజలు భావించడంలో ఆశ్చర్యం లేదు. రాజ్యాంగ ప్రమాణాలు, నియమాలకు విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను బలహీనపరుస్తుండడంపై పలువురు ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లో మోదీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. భారత సమాఖ్య విధానంపై ప్రప్రథమ ప్రధాన దాడి 1959లో కేరళలో ఇఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వంలోని కమ్యూనిస్టు ప్రభుత్వంపై జరిగింది. అధికరణ 356 (రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడంలో కేంద్ర ప్రభుత్వ అధికారాలను వివరిస్తుంది)ను ఉపయోగించడం ద్వారా, ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలోకి వచ్చిన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేశారు. ఆ రాజ్యాంగ అక్రమాన్ని ప్రోద్బలించినవారు కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరాగాంధీ, కేంద్ర హోం మంత్రి గోవింద్ వల్లభ్ పంత్. నాడు ప్రధానమంత్రిగా ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ సమున్నత చరిత్రకు అదొక కళంకంగా మిగిలిపోయింది. నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న 17 ఏళ్ళ కాలంలో అధికరణ 356ను మొత్తం ఎనిమిదిసార్లు ప్రయోగించారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన తరువాత ఆ అధికరణను తరచుగా ఉపయోగించారు. ఒక అంచనా ప్రకారం ఇందిర ప్రధానిగా ఉన్న రెండు కాలాల (తొలుత 1966– 77 పిదప 1980–84 సంవత్సరాల మధ్య)లోనూ అధికరణ 356ను మొత్తం 50 సార్లు ప్రయోగించారు. సంవత్సరానికి సగటున 3 సార్లు కంటే ఎక్కువగా '356' అమలులోకి వచ్చింది. ముఖ్యంగా రెండు దశలలో అధికరణ 356ను నిర్నిరోధంగా ఉపయోగించారు. తొలుత 1970–71లోనూ, మలిసారి 1980లోనూ అది జరిగింది. 1969లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చీలిక అనంతరం రాష్ట్ర ప్రభుత్వాలలో తన వర్గానికి ఆధిపత్యం సమకూరేందుకు ఇందిర సకల ప్రయత్నాలూ చేశారు. 1977లో అధికారాన్ని కోల్పోయి 1980లో మళ్ళీ అధికారంలోకి వచ్చిన ఇందిర కాంగ్రేసేతర రాజకీయ పక్షాల మద్దతుతో నడుస్తున్న వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను బర్తరఫ్ చేసేందుకై ఆమె ఆ అధికరణను తరచు ఉపయోగించుకున్నారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వం 1989 సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోవడంతో భారత రాజకీయాలలో ఇందిర శకం అంతమయింది. రాజీవ్ గాంధీ అధికారంలోకి వచ్చిన దరిమిలా పాతిక సంవత్సరాల పాటు సంభవించిన రాజకీయ పరిణామాలను ఒకసారి సింహావలోకనం చేసుకుంటే ఆ కాలం భారత సమాఖ్య విధానంలో స్వర్ణయుగంగా అభివర్ణించవచ్చు. లైసెన్స్–పర్మిట్‌రాజ్ వ్యవస్థ కూలిపోయింది. సార్వత్రిక ఎన్నికలలో ఏ ఒక్క పార్టీకి పూర్తి మెజారిటీ ఇవ్వకుండా దేశ పౌరులు అపూర్వ ప్రజాస్వామిక వివేకాన్ని ప్రదర్శించారు. అదే కాలంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయి. పాలనలో సహకార భావన విలసిల్లింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించుకున్నాయి. 2014 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ గెలవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. భారత సమాఖ్య విధానానికి అపాయం వాటిల్లింది. ఏడున్నర సంవత్సరాల మోదీ పాలనలో అధికరణ 356ని ఎనిమిదిసార్లు ప్రయోగించారు. సంవత్సరానికి ఇంచుమించు ఒకసారి దాన్ని ప్రయోగించారు. అధికరణ 356ని ప్రయోగించడమనే ప్రమాణాన్ని ఆధారంగా చూస్తే రాష్ట్రాల హక్కులను గౌరవించడంలో ఇందిర కంటే మోదీయే ఎక్కువ గౌరవప్రదంగా వ్యవహరించారని చెప్పవచ్చు. అయితే పలు ఇతర విధాల మన సమాఖ్య విధానాన్ని ఆయన బలహీనపరిచారని చెప్పితీరాలి. మరే ఇతర ప్రధానమంత్రి కంటే ఆయనే మన సమాఖ్య పాలనకు ఎక్కువ చేటు చేశారు. ఐదు విధాలుగా సాగిన ఆ హానికర పాలనను మరింత వివరంగా చూద్దాం. ప్రధాన విధానాలను, ముఖ్య చట్టాలను వాటిని అమలుపరచవలసిన రాష్ట్రాలను సంప్రదించకుండా రూపొందిస్తున్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇటీవల ఉపసంహరించుకున్న మూడు సాగు చట్టాలే ఇందుకొక ఉదాహరణ. అలాగే విద్య, సహకార సంఘాలు, బ్యాంకింగ్ మొదలైన వాటికి సంబంధించిన నిర్ణయాలను కూడా కేంద్రమే స్వయంగా తీసుకుని వాటిని రాష్ట్రాలపై రుద్దుతోంది. ఇది సమాఖ్య విధాన స్ఫూర్తిని పూర్తిగా మంటగలపడమే కాదూ? రెండోది శాంతిభద్రతలు. ఇది రాష్ట్రాలకు సంబంధించిన అంశం. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల స్వతంత్ర ప్రతిపత్తిని బలహీనపరిచింది. తమ అధికార పరిధిలోని ప్రాంతాలలో స్వతంత్రంగా చర్యలు చేపట్టలేని పరిస్థితిని మోదీ సర్కార్ కల్పించింది. రాజకీయ అసమ్మతిని అణచివేసేందుకు 'ఊపా'ను విచక్షణారహితంగా ప్రయోగించింది. జాతీయ దర్యాప్తు సంస్థకు విస్తృత అధికారాలు కల్పించింది. రాష్ట్రాలను సంప్రదించడం ద్వారా దేశాన్ని కలసికట్టుగా నడిపించేందుకు కొవిడ్ ఉపద్రవం ఒక అవకాశాన్ని కల్పించింది. అయితే మోదీ ప్రభుత్వం మొదటి నుంచీ ఏకపక్షంగా వ్యవహరించింది. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంతవరకు కొవిడ్‌ను ఒక మహమ్మారిగా ప్రకటించడాన్ని వాయిదా వేసింది. ఆ తరువాత కేవలం నాలుగు గంటల వ్యవధిని మాత్రమే ఇచ్చి లాక్‌డౌన్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వాలను మాత్రమే కాదు, కేంద్రమంత్రి మండలిని కూడా సంప్రదించకుండానే లాక్‌డౌన్‌ను ప్రకటించారు లాక్‌డౌన్‌తో పాటు 'జాతీయ విపత్తు నిర్వహణ చట్టం' (ఎన్‌డిఎమ్‌ఏ)ను కూడా ప్రయోగించారు. ఈ విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించనే లేదు. మూడోది –తనను వ్యతిరేకిస్తున్న రాజకీయ పక్షాలు, రాష్ట్ర ప్రభుత్వాలను బలహీనపరిచేందుకు సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మొదలైన దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటుంది. నాలుగోది– తనను వ్యతిరేకిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై ఒక పద్ధతి ప్రకారం దాడి చేసేందుకై ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల మద్దతును మోసపూరిత పద్ధతులలో కూడగట్టుకునేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోంది. స్వతంత్ర భారత ఐఏఎస్, ఐపీఎస్ వ్యవస్థల స్రష్ట సర్దార్ వల్లభ్ భాయి పటేల్. ఆ అధికారులు పాలనా దక్షత కలిగివుండి కేంద్రం, రాష్ట్రాల మధ్య వారధులుగా ఉండాలని ఆయన భావించారు. అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల స్వార్థపర ఆదేశాలకు అనుగుణంగా కాకుండా రాజ్యాంగానికి నిబద్ధమై ఆ అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని సర్దార్ పటేల్ నిర్దేశించారు. ఇప్పుడు ఆయన స్థానంలో ఉన్న పెద్ద మనిషి తన అధికారుల నుంచి వ్యక్తిగత, సైద్ధాంతిక విధేయతను డిమాండ్ చేస్తున్నారు. బెంగాల్, మహారాష్ట్ర తదితర బీజేపీయేతర ప్రభుత్వాల పాలనలో ఉన్న రాష్ట్రాలలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కేంద్రానికి అనుకూలంగా వ్యవహరించేలా ఒత్తిడి చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర సంబంధాలలో సామరస్యం కొరవడేలా చేస్తున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే రాజ్యాంగబద్ధ పాలన భావనకు విరుద్ధంగా మోదీ సర్కార్ వ్యవహరిస్తోంది. ఐదోది– ప్రధానమంత్రి వ్యక్తిపూజను పెంపొందించడం. భారత్ (రాష్ట్రాలు, కేంద్రం సమాన భాగస్వాములుగా ఉన్న) ఒక సమాఖ్య రాజ్యం అన్న భావనను బలహీనపరుస్తోంది.

# 'ఆ సఖ్యత' రాష్ట్రాలలో ఎందుకు లేదు?




భారత సహకార సమాఖ్య వ్యవస్థలో ఒక ముఖ్య భూమికగా భావించబడుతున్న గవర్నర్ స్థానం అది ఏర్పాటైన నాటినుంచి ఏదో ఒకరకమైన వివాదాస్పద వ్యవస్థగా మిగిలిపోయింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వ్యవహారమే ఇందుకొక తాజా తార్కాణం. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం తన పట్ల అవమానకరంగా ప్రవర్తిస్తున్నదని ప్రధానమంత్రిని, కేంద్ర హెూం మంత్రిని కలిసి తమిళిసై ఫిర్యాదు చేసినట్లు వార్తలొచ్చాయి. తనను అవమానిస్తున్నారని, వివక్ష చూపుతున్నారని, గవర్నర్‌కు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వడం లేదని మీడియా ప్రతినిధులతో ఆమె అన్నారు. అంతటితో ఆగకుండా తాను తలచుకుంటే రాష్ట్ర ప్రభుత్వం పడిపోయేదని తమిళిసై అన్నట్లు కూడా వార్తలొచ్చాయి! మన దేశంలో ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అంటే, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడ్డ రాష్ట్రాధినేత. సమస్త కార్యనిర్వాహక అధికారాలు ఆయన ఆధీనంలోనే ఉంటాయి. రాష్ట్ర శాసనసభ మెజారిటీ సభ్యుల నాయకుడు ఆయన. గవర్నర్ విషయానికొస్తే, రాజ్యాంగం ప్రకారం, ఆయన లేదా ఆమె, రాష్ట్రానికి నామమాత్రపు అధిపతి మాత్రమే. నియమించేది ప్రధాని సిఫారసు మేరకు రాష్ట్రపతి. కేంద్రంలో రాష్ట్రపతికి ఎలాంటి అధికారాలు, విధులు ఉంటాయో రాష్ట్ర స్థాయిలో గవర్నర్‌కు కూడా అలాంటి అధికారాలు, విధులే ఉంటాయి. రాజ్యాంగపరంగా తమకు సంక్రమించిన అధికారాలను సహకార సమాఖ్య స్ఫూర్తితో భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడానికి మాత్రమే గవర్నర్లు ఉపయోగిస్తారని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. అయితే అందరూ కాకపోయినా కొందరు గవర్నర్లు, అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం అండతో వాటిని దుర్వినియోగం చేయడం వాస్తవం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గవర్నర్ అధికారాలను, కేంద్రంలో రాష్ట్రపతి అధికారాలను పోల్చి చూస్తే ఆసక్తికరమైన విషయాలు అవగతమౌతాయి. భారత రాజ్యాంగ నిబంధనల, ప్రకరణల ప్రకారం అపరిమితమైన అధికారాలు ఉన్నది రాష్ట్రపతికా? లేక ప్రధానమంత్రికా? అన్న ఒక విద్యుత్ చర్చ జరిగితే, వచ్చే సమాధానం, నిర్ద్వంద్వంగా రాష్ట్రపతికే విశేషాధికారాలు ఉన్నాయనేది. గవర్నర్లకు అలా అధికారాలు లేవు. భారత రాష్ట్రపతిని లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు, రాష్ట్రాల శాసనసభ సభ్యులు, అంతా కలిసి ఎన్నుకుంటారు కాని ప్రధానమంత్రి కేవలం లోక్‌సభ సభ్యుల్లో మెజారిటీ పార్టీకి మాత్రమే నాయకుడు. పోనీ ఎక్కువలో ఎక్కువ, పార్లమెంటరీ పార్టీ నాయకుడు. దీనర్థం, ప్రాతినిధ్యపరంగా రాష్ట్రపతే ప్రధానికంటే ఎక్కువ. గవర్నర్ విషయంలో అలా కాదు. గవర్నర్ కేవలం నామినేటెడ్ అయిన వ్యక్తే. ముఖ్యమంత్రి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వ్యక్తి. భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణంలో కూడా, స్పష్టంగా కానీ, పరిపూర్ణంగా కానీ, అస్పష్టంగా కానీ, ఎక్కడా రాష్ట్రపతి కంటే ప్రధానమంత్రికి ఎక్కువ అధికారాలున్నాయని చెప్పడం జరగలేదు. కాకపోతే చాలామంది రాజ్యాంగ నిపుణులు బ్రిటిష్ నమూనాను, అక్కడి అనుభవాలను, సంప్రదాయాలను మన రాజ్యాంగానికి అన్వయించి ఉదాహరణలు ఇస్తుంటారు. వాస్తవానికి మనది చాలావరకు బ్రిటిష్ మోడల్ అయినప్పటికీ దాన్ని మొత్తానికి మొత్తం అనుసరించడం లేదు. కొంతమేరకు మనది పార్లమెంటరీ వ్యవస్థ అయితే, కొంతమేరకు ప్రెసిడెన్షియల్ వ్యవస్థ అనాలి. అయినప్పటికీ ఇంతవరకూ ఏ రాష్ట్రపతి తన అధికారాలను ఉపయోగించుకున్న దాఖలాలు కాని, దుర్వినియోగపరచిన సందర్భాలు కానీ, తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన సందర్భాలు కాని, తనను అవమానించారని చెప్పడం కాని, తాను తలచుకుంటే కేంద్ర ప్రభుత్వం పడిపోయేది అని అనడం కాని జరగలేదు. దీనికి ప్రధాన కారణం రాష్ట్రపతిగా ఎన్నికైన వారు ప్రధానికి, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఆమోదయోగ్యమైన వ్యక్తి కావడమే. గవర్నర్ల విషయంలో అలా కాదు. ముఖ్యమంత్రికి ఆమోదయోగ్యమైన వ్యక్తి అయినా, కాకపోయినా ప్రధాని సూచన మేరకు రాష్ట్రపతి నియమిస్తారు. అలా నియమితుడైన వ్యక్తి చాలా సందర్భాలలో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన వ్యక్తి అయ్యుంటారు. భారత రాజ్యాంగం ప్రకారం నిజమైన కార్యాచరణ వ్యవస్థ రాష్ట్రపతిదే కాని ప్రధానిది కాదు. రాష్ట్రపతికి సహాయపడేందుకు, సలహా ఇచ్చేందుకు మంత్రిమండలి ఏర్పాటుకు సంబంధించి ఆర్టికల్ 74 వివరిస్తుంది. రాష్ట్రపతి తన విధుల నిర్వహణలో ప్రధానమంత్రి నాయకత్వంలోని మంత్రిమండలి సలహాలను, సూచనలను స్వీకరిస్తారని ఆ అధికరణలో పేర్కొనడం జరిగింది. రాష్ట్రాలలో కూడా గవర్నర్ పాత్ర ఇలాంటిదే. ముఖ్యమంత్రి నాయకత్వంలోని మంత్రిమండలి సూచనలను, సలహాలను పాటించి తీరాల్సిందే. భారత గణతంత్ర రాజ్యానికి సర్వాధినేత రాష్ట్రపతి. కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థలకు రాష్ట్రపతే అధిపతి. త్రివిధ దళాలకు ఆయనే కమాండర్ ఇన్ చీఫ్. రాష్ట్రపతి నేరుగా కానీ లేదా తన అధీనంలో పనిచేస్తున్న మరే అధికారి ద్వారా కానీ, తన అధికారాలను అమలు చేయవచ్చునని రాజ్యాంగంలోని ఆర్టికల్ 53 చెప్తున్నది. వివాదాస్పద, చర్చనీయాంశమైన ఆర్డినెన్సులను జారీ చేసే శాసనాధికారం కూడా రాష్ట్రపతిదే. ఆ విధంగా రాష్ట్రపతికి అపారమైన అధికారాలున్నాయనాలి. కాకపోతే ఇంతవరకు ఎన్నికైన రాష్ట్రపతులందరు ప్రతి విషయంలో ప్రధానమంత్రులకు ఆమోదయోగ్యంగా నిర్ణయాలు తీసుకున్నారు. కౌశిక్ రెడ్డి విషయంలో తమిళిసై లాగా విభేదించిన సందర్భాలు కేంద్రంలో దాదాపు లేవనే చెప్పాలి. అధికరణ 75 ప్రకారం ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. ప్రధానిని రాష్ట్రపతి నియమించడానికి ఫలానా విధమైన పద్ధతి అని రాజ్యాంగంలో ఎక్కడా ప్రత్యేకంగా నిబంధనలు పొందుపరచలేదు. సంప్రదాయాలుండవచ్చు. అది పూర్తిగా రాష్ట్రపతి విచక్షణాధికారం. ఇందిరాగాంధీ హత్యానంతరం అప్పటి రాష్ట్రపతి జైల్ సింగ్, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా రాజీవ్ గాంధీని ఎన్నుకోక ముందే ఆయన్ను ప్రధానిగా పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. 1989 సాధారణ ఎన్నికల అనంతరం, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి విముఖత వ్యక్తపరచడంతో వీపీ సింగ్‌ను ప్రధానిగా నియమించడానికి, ఆ తరువాత ఆయన రాజీనామా దరిమిలా, మొదలు రాజీవ్ గాంధీని, తరువాత చంద్రశేఖర్‌ను ఆహ్వానించడానికి, అప్పటి రాష్ట్రపతి వెంకట్రామన్ తన విచక్షణాధికారాలను పూర్తిగా వినియోగించుకున్నారు.

ఇంతవరకూ చెప్పిన ఉదాహరణలు రాష్ట్రపతి విచక్షణాధికారాలకు సంబంధించినవి కాగా, 1979లో నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా వ్యవహరించిన తీరు ఆ పదవికి ఉన్న ప్రాధాన్యతను తెలియచేస్తుంది. మొరార్జీ దేశాయి ప్రభుత్వం విశ్వాస నిరూపణలో ఓటమి తరువాత మొదలు వైబీ చవాన్‌ను ఆహ్వానించడంలో, తరువాత, మొరార్జీకి మరో చాన్స్ ఇవ్వకుండా ఉండడంలో, చరణ్ సింగ్‌ను చివరకు ప్రధానిగా నియమించడంలో రాష్ట్రపతి పాత్ర ప్రాముఖ్యత సంతరించుకున్నదే కాకుండా ఆ వ్యవస్థకున్న విశేష అధికారాలను కూడా ప్రస్ఫుటపరుస్తున్నది. ఆ తరువాత చరణ్ సింగ్‌ను విశ్వాస పరీక్షకు ఆదేశించారు రాష్ట్రపతి. అలా ఆదేశించడం అదే అప్పటికి మొదటిసారి. 25 రోజుల్లోపలే చరణ్ సింగ్ ప్రధానిగా రాజీనామా చేసి పార్లమెంట్‌కు పోని మొదటి–, చివరి ప్రధానిగా చరిత్రపుటల్లో మిగిలిపోయారు. లోక్‌సభను రద్దు చేయమన్న ఆయన సిఫార్సుకు నీలం సంజీవరెడ్డి అంగీకరించారు. చరణ్ సింగ్‌ను ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగమన్నారు. దరిమిలా చోటు చేసుకున్న పరిణామాలు రాష్ట్రపతిని విమర్శించాయే కాని ఆయన అధికారాలను కుదించలేకపోయాయి. ఎందుకంటే రాష్ట్రపతి అధికారం అంత గొప్పది కాబట్టి. ఈ ఉదాహరణలన్నీ ఒకటే విషయాన్ని స్పష్టంగా తెలియచేస్తున్నాయి. ప్రధానమంత్రి, ఆయన మంత్రిమండలి వందకు వంద శాతం రాష్ట్రపతి అభిమతానికి అనుగుణంగానే పదవిలో కొనసాగుతారు. కొనసాగి తీరాలి. ఇంతవరకూ జరగకపోయినా, ఇక ముందు జరిగే అవకాశాలు ఏమాత్రం లేకపోయినా, రాజ్యాంగంలోని అంతర్లీన అర్థం ప్రకారం, సంపూర్ణ మెజారిటీ ఉన్నప్పటికీ, తాను నియమించిన ప్రధానిని, ఆయన ప్రభుత్వాన్ని రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. కాని అలా జరగడం కాని, రద్దు చేస్తాననడం కానీ జరగలేదు. రాష్ట్రాలలో కొందరు గవర్నర్ల లాగా కేంద్రంలో రాష్ట్రపతి కూడా ప్రవర్తిస్తే స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిస్థితి ఏమయ్యుండేదో? ఇన్ని అధికారాలున్న ఏ భారత రాష్ట్రపతి ఈ 75 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో ఎన్నడూ వివాదాస్పదం కాలేదు. ఒక పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నుకోబడిన రాష్ట్రపతి, ఒక నీలం సంజీవరెడ్డి లాగానో, ఒక ప్రణబ్ ముఖర్జీ లాగానో తాము ఎన్నుకోబడిన తరువాత వేరే పార్టీ అధికారంలోకి వచ్చినా వివాదరహితంగా ప్రధానితో కలివిడిగా, సఖ్యతగా పనిచేశారు. కేంద్రంలో రాష్ట్రపతికి ఉన్నట్లుగా రాష్ట్రాలలో అధికారాలు లేని గవర్నర్లు కొందరి విషయంలో అలా ఎందుకు జరగడం లేదనేది కోటి రూకల ప్రశ్న.

# కొత్త సారథి!

పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ చివరి సోదరుడు షెహబాజ్ షరీఫ్ ఆ దేశ కొత్త ప్రధానిగా ప్రమాణం చేశారు. విపక్ష కూటమి ఉమ్మడి అభ్యర్థిగా నిలబడిన ఈయన ఇమ్రాన్ ఖాన్ పార్టీ ఓటింగుకు దూరంగా ఉండి వాకౌట్ చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. చివరిబంతివరకూ ఆడతాను తప్ప రాజీనామా చేయబోనని భీకరప్రతిజ్ఞ చేసిన ఇమ్రాన్ ఖాన్ చివరకు విపక్షాల చేతుల్లో క్లీన్ బౌల్డ్ కాక తప్పలేదు. భారత్ తో సంబంధాల విషయంలోనూ అన్నబాటలోనే షెహబాజ్ నడుస్తారన్న వాదనలు ఉన్నప్పటికీ, ప్రమాణం చేయగానే ఆయన చేసిన వ్యాఖ్యలు అంతరుచికరంగా లేవు. చిన్న షరీఫ్ ప్రధానికాగానే తన తొలి ఉపన్యాసంలోనే కశ్మీర్ ప్రస్తావనే అధికంగా చేసి ఉభయదేశాల సంబంధాలనూ దానితో ముడిపెట్టారు. 2019 ఆగస్టులో భారత ప్రభుత్వం 370 అధికరణ రద్దు ద్వారా ఏకపక్ష దూకుడువైఖరి ప్రదర్శిస్తే మనం ఇంతవరకూ చేతులు ముడుచుకుకూచున్నామని ఆగ్రహంగా అన్నారు. కశ్మీరీల రక్తంతో రోడ్లు ఎర్రబడ్డాయనీ, లోయ రక్తం ఓడుతోందనీ, ప్రజలు దుర్భరస్థితిలో ఉన్నారనీ, అందువల్ల వారికి రాజకీయంగానూ, దౌత్యపరంగానూ, నైతికంగానూ పాకిస్థాన్ తన మద్దతు అందిస్తుందని ప్రకటించారు. అంతర్జాతీయ వేదికలపైన కశ్మీర్ అంశాన్ని లేవనెత్తే ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోబోమని బల్లగుద్దిమరీ ప్రకటించారు. భారత్ తో సత్సంబంధాలు కోరుతున్నామని అంటూనే ముందు కశ్మీర్ సంగతి తేలితేనే మిగతావన్నీ కొలిక్కివస్తాయని అన్నారాయన. ప్రధానికాక ముందు ఆయన మీడియాతో మాట్లాడిన పలు సందర్భాల్లో ఆవేశంగా చేతులు అటూ ఇటూ తిప్పుతూ చానెళ్ళ మైకులు కిందకు తోసేసిన విడియోలు కొన్ని ఇప్పుడు ప్రచారంలోకి వచ్చాయి. చిన్న షరీఫ్ కు కొంత ఆవేశం ఉన్నా, ఆలోచనాపరుడు కూడానని అంటారు. తన పదవీకాలంలో భారత్ పట్ల ఇమ్రాన్ ప్రదర్శించిన మెతకవైఖరిమీద గుర్రుగా ఉన్న విపక్షాలను చల్లార్చేందుకే కొత్త ప్రధాని కశ్మీర్ పై ఇంతఘాటుగా మాట్లాడి ఉండవచ్చు. అంతమాత్రాన ఆ వ్యాఖ్యలు పాక్ అంతర్గత వినియోగానికి మాత్రమేననీ, మనకు నష్టం చేయవనీ ఉదాసీనంగా ఉండటం సరికాదు. చివరిబంతివరకూ ఆడేపేరిట ఇమ్రాన్ ఖాన్ చివరకు దేశం పరువుతీశారన్న విమర్శలు లేకపోలేదు. స్వతంత్రపాకిస్థాన్ లో ఇప్పటివరకూ ఒక్క ప్రధాని కూడా పూర్తికాలం కుర్చీలో కూచున్న రికార్డు ఎలాగూ లేకపోగా, అవిశ్వాస తీర్మానంతో అధికారానికి దూరమైన తొలి ప్రధాని ఇమ్రాన్. నాలుగేళ్ళక్రితం సైన్యం మద్దతుతో అధికారంలోకి వచ్చిన ఇమ్రాన్, గత ఏడాది పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అధినేత నియామకం విషయంలో సైన్యం అభీష్టానికి భిన్నంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. సంకీర్ణంలో కీలకభాగస్వాములు తప్పుకోవడం, విపక్షాలు కలసికట్టుగా అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వడంతో మొదలైన సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ఇమ్రాన్ 'విదేశీకుట్ర' సిద్ధాంతం ముందుకు తేవడం సహా చాలా ప్రయత్నాలు చేశారు. ఉక్రెయిన్ మీద యుద్ధం ఆరంభించిన రోజునే ఆయన రష్యాలో కాలూనిన విషయం తెలిసిందే. ఈ స్వతంత్ర వైఖరి నచ్చని అమెరికా తనను తక్షణం గద్దెదింపేయమంటూ ఓ హెచ్చరికలేఖ ఇచ్చిందని ఇమ్రాన్ ఆరోపించారు. భారతదేశం మాదిరిగా మనం సర్వస్వతంత్రంగా ఎందుకు ఉండలేకపోతున్నామనీ, అమెరికాకు ఊడిగం చేయడం ద్వారా ఏమి సాధించామనీ ప్రశ్నించారాయన. ఈ విదేశీకుట్ర ఆరోపణలను అడ్డుపెట్టుకొని సభలో అవిశ్వాసతీర్మానాన్ని రానివ్వకుండా చేసే ప్రయత్నాలు కూడా కొన్ని మొదట్లో నడిచాయి. ఆ తరువాత ప్రధాని సూచనమేరకు రాష్ట్రపతి 342మంది సభ్యులున్న సభను రద్దుచేశారు కూడా. దీంతో విపక్షాలన్నీ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. అప్పటివరకూ తీసుకున్న అన్ని నిర్ణయాలనూ రద్దుచేస్తూ, జాతీయ అసెంబ్లీని పునరుద్ధరిస్తూ విపక్షాల అవిశ్వాసతీర్మానానికి సుప్రీంకోర్టు దారులు పరిచింది. సభలో సంఖ్యాబలం లేని ఇమ్రాన్ ఇక ఓటమి తప్పదని గ్రహించి అమెరికా పూర్వాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తరహాలో తన అభిమానులను రోడ్డుమీదకు రమ్మని పిలుపునిచ్చాడు కూడా. ఇక, శనివారం ఉదయమే సభ సమావేశమైనా చివరినిముషంలో స్పీకర్ రాజీనామాతో అర్ధరాత్రి కూడా ఆరంభం కాకపోవడంతో చీఫ్ జస్టిస్ మళ్ళీ రంగప్రవేశం చేయవలసివచ్చింది. దీంతో ఇమ్రాన్, ఆయన పార్టీ వాకౌట్ పేరిట మొఖంచాటేసిన స్థితిలో విపక్షాలన్నీ కలసికట్టుగా ఆయనను తప్పించాయి. నయా పాకిస్థాన్ అన్న ఇమ్రాన్ నినాదాన్ని అవహేళన చేస్తూ 'పురా పాకిస్థాన్'కు విపక్షాలు స్వాగతం పలికిన నేపథ్యంలో, పాక్ పరిణామాలను భారత్ అప్రమత్తతతో గమనించడం ఉత్తమం.

## ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రవి




ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 12: వికారాబాద్ జిల్లా కోడంగల్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రవి గారికి మరియు సిఐ గారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి గారు మరియు పోచమ్మ తాండ సర్పంచ్ కే శంకర్ గారు ఉప సర్పంచ్ శంకర్ నాయక్ గారు విద్యా కమిటీ చైర్మన్ గోపాల్ నాయక్ గారు వార్డ్ మెంబర్ కళ్యాణ్ నాయక్ ,సన్మానించడం జరిగింది

## అదివాసి కోలం గిరిజన సమస్యలు పరిష్కాలించాలని తాహసిల్థార్ వినతి




జన్నారం, రూరల్, ఏప్రిల్ 12, ప్రజాపాలనబీ మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీలోని రాయికుట్ట గ్రామం అదివాసి కోలం గిరిజన సమస్యలు పరిష్కాలించాలని తాహసిల్థార్ ఇట్యాల కిషన్ కు మంగళవారం రాయికుట్ట గ్రామ కోలం గిరిజనులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రాగు నీరు బోరు ఎండిపోయి, నీరులేక ఇబ్బంది పడుతున్నామని అవేదన వ్యక్తపరిచారు, ఈ గ్రామానికి చెందిన నిరుపేద కోలం గిరిజనులకు భూమిలేక, ఇంటిస్థలం లేక, రెసెన్ కార్డు లేక, ఒంటరి మహిళలకు, వయ్సోవృద్ధులకు పింఛన్లు రాలేక కష్టతరంగా జీవనం కోనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో కొత్తపేట గ్రామ కార్యదర్శి అత్రంజైర్యు, వ్యవసాయ కార్మిక సంఘం అశోక్, మండల కార్యదర్శి ఎస్ కె అబ్దుల్లా, మహిళ సభ్యురాలు అమ్మబాయి, అయ్యిబాయి, కోలం గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు వర్ధంతి కార్యక్రమానికి హాజరైన టిఆర్ఎస్ నాయకులు



నియోజకవర్గ పరిధిలోఎర్రుపాలెం ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం గ్రామానికి చెందిన డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ మగినం వీరభద్రం తండ్రి గారైన మగినం వెంకటేశ్వర్లు ప్రధమ వర్ధంతి సందర్భంగా పూలు చల్లి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీ చావా రామకృష్ణ, ఎంపీపీ శ్రీమతి దేవరకొండ శిరీష , జెడ్పిటిసి శీలం కవిత, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, టిఆర్ఎస్ మండల కార్యదర్శి శ్రీనివాస రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ కోటయ్య, యువజన అధ్యక్షులు కొండేపాటి సాంబశివరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బాల రాఘవరెడ్డి , సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ కత్తులు, పాల్ సెట్ తిరుపతి రావు, ఎంపీటీసీ కిషోర్ బాబు,ఎంపీటీసీ కృష్ణారావు, బుర్ర మురళి, సర్పంచ్ పురుషోత్తం రాజు, సర్పంచ్ భాస్కర్ రెడ్డి, కూరపాటి కోటేశ్వరావు , గుర్రాల పుల్లా రెడ్డి, %ంఐ% సెల్ అధ్యక్షులు భాస్కర్ , ఎర్రమల కృష్ణా రెడ్డి, ఆవులు ముత్తయ్య, సర్పంచ్ రామకృష్ణ, సర్పంచ్ పుల్లా రెడ్డి, సొసైటీ చైర్మన్ సాంబశివరావు, అంకి రెడ్డి, గ్రామ అధ్యక్షుడు చిన్న రాము, తుపాకుల నాగేశ్వరావు,సుధీర్, చిరంజీవి, దేవరకొండ రవి, బాలరాజు, కృష్ణ, ప్రకాష్ ,పులి నాగయ్య, గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికార పార్టీ ధర్నా చేయడం సిగ్గు చేటు

### కాంగ్రెస్ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ బ్యూరో 12 ఏప్రిల్ ప్రజాపాలన : అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం నుండి బిజెఆర్ కూడలి వరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెరిగిన పెట్రోల్ డీజిల్, గ్యాస్, కరెంటు చార్జీలు, బస్సు ఛార్జిలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని దెప్పిపొడిచారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని పెంచిన ధరలను వెంటనే తగ్గించే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఏ ప్రభుత్వం చాలా కాలం కొనసాగదని గుర్తు చేశారు నిత్యావసర ధరలు కూడా సామాన్యుని వంటలలో కుతకుతలాడుతున్నాయని వెల్లడించారు. నిరుద్యోగస్తులను మోసం చేసే ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటించి ఆశల పల్లకి ఊరేగింపు చేస్తున్నారని ధ్వజ మెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి, ధారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రత్నా రెడ్డి శివారెడ్డి పేట్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ కిషన్నాయక్ చామల రఘుపతి రెడ్డి చాపల శ్రీనివాస్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంచలనంగా మారిన ఫారెస్ట్ అధికారుల వరుస సస్పెన్షన్...



పాలేరు ఏప్రిల్ 12 ప్రజాపాలన ప్రతినిధి :కూసుమంచి అటవీ శాఖ అధికారుల వరుస సస్పెన్షన్లు జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారాయి.మంగళవారం కూసుమంచి రేంజ్ అధికారి జ్యోత్స్నదేవిని లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులు నేపథ్యంలో సస్పెన్షన్ చేస్తూ రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ రాకేష్ మోహన్ డోబ్రియల్ మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు.అలాగే గత మూడు రోజుల క్రితం నేలకొండపల్లి బీట్ అధికారి,సెక్షన్ అధికారిపై సస్పెన్షన్ కి గురైన విషయం తెలిసిందే.వీరు ఓ మహిళా గుత్తేదారు నుంచి లంచం తీసుకున్నారనే ఆరోపణలతో వీరిపై ఫిర్యాదు అందడంతో ఉన్నతాధికారులు విచారణ అనంతరం సస్పెన్షన్స్ చేపట్టారు.మరికొంత మరికొంత మందిపై విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. వీరు కోదాడ-ఖమ్మం వెళ్లే జాతీయ రహదారిపై కూసుమంచి అటవీ రేంజ్ పరిధిలోని నేలకొండపల్లి, ముదిగొండ మండలాల్లో మొత్తం 324 చెట్ల నరికి వేతకు సంబంధించి జిల్లాకు చెందిన బానోత్ ప్రమీల అనే గుత్తేదారు కాంట్రాక్టును దక్కించుకుంది. అయితే ఆమెకు నరికివేత,తరలింపు అనుమతులు విషయంలో ఎఫ్ఆర్ఓ జ్యోత్స్నదేవి గుత్తేదారు ప్రమీలను డబ్బులు డిమాండ్ చేశారని ప్రమీల ఉన్నతాధి కారులకు పిర్యాదు చేసారు.దీనితో అటవీ శాఖ అధికారులు అడిగారని అక్కడితో ఆగకుండా ప్రతి లోడుకు కొంత నగదు ముట్టజెప్పాల్సిందిగా హుకుం జారీ చేసినట్లు గుత్తేదారు చీఫ్ కన్జర్వేటర్కు ఫిర్యాదు చేశారు.అలాగే రూరల్ మండలం తల్లంపాడు వద్ద సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై రెండు చెట్లును నరకాల్సిందిగా అధికారులు ప్రమీలను సంప్రదించారు. దీనితో ప్రమీల తన కూలీలను పంపగా ఫారెస్ట్ అధికారులు అక్కడ కూడా డబ్బు డిమాండ్ చేసి కులం పేరుతో దూషించిందని 25న ఫిబ్రవరిన ప్రమీల ఫిర్యాదులో పేర్కొన్నారు.గుత్తేదారు 2021 ఆగస్టు 21న అనుమతులు పొందారు.తల్లంపాడు ఘటనతో ఫిర్యాదు చేయగా ఉన్నతాధికారులు మార్చి 5న విచారణ ప్రారంభించి నిర్ధారణ అనంతరం ఒక్కొకరిపై సస్పెన్షన్ వేస్తూ వస్తున్నారు.తీగ లాగితే డొంక కదిలినట్లు విచారణ ఇంకా పూర్తికావాల్సి ఉంది.ఈ వ్యవహారంలో మరికొంత మంది క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెన్షన్ కి గురైయ్యే అవకాశం కనిపిస్తోంది. వరుసగా ఫారెస్ట్ అధికారులు సస్పెన్షన్ కి గురికావడంతో ప్రస్తుతం ఈ టాపిక్ జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది.

## మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వసంత్‌కు అభినందన




వికారాబాద్ బ్యూరో 12 ఏప్రిల్ ప్రజా పాలన : శ్రీ సీతారాముల వారి కళ్యాణం తలంబ్రాలు వికారాబాద్ డిపో పరిధిలో అత్యధికముగా 3235 తలంబ్రాలు బుకింగ్ చేసుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలని డిపో మేనేజర్ బి.మహేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలంబ్రాలు సేకరణ కొరకు కృషి చేసిన కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వసంత్ ను డిపో మేనేజర్, డివిఎం జ్యోతి మేడం శాలువాతో సత్కరించి, అప్రిసియేషన్ లెటర్ ఇచ్చారు. వికారాబాద్ డిపో పరిధిలోని అన్ని మండలాల ప్రయాణికులకు విజ్ఞప్తి ఏమనగా పెళ్లి ముహుర్తాలు అత్యధికంగా ఉన్నందున ఆర్టీసీ బస్సులను అతి చౌకగా, తక్కువ ధరకు ఎటువంటి డిపాజిట్ లేకుండా 15% తగ్గింపుతో బస్సులు అద్దెకు ఇవ్వబడునని స్పష్టం చేశారు. ఒక నెల రోజుల ముందుగానే బుక్ చేసుకున్న వారికి 20% తగ్గింపుతో బస్సులు అద్దెకు ఇవ్వబడును. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వివాహాది శుభకార్యాలకు, పిక్నిక్ లకు, విహార యాత్రలకు వెళ్ళువారు మాయొక్క బస్సులను బుక్ చేసుకొనగలరని డిపో మేనేజర్ ప్రయాణికులను ఒక ప్రకటనలో కోరినారు. టిఎస్ఆర్ టిసి వికారాబాద్ డిపోలో హెవీ డ్రైవింగ్ స్కూల్ కలదని గుర్తు చేశారు. ఎవరైనా ఔత్సాహికులైన డ్రైవర్లు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కావాలన్న వారికీ డిపోలో డిఎం బి.మహేష్ కుమార్ ను సంప్రదించిన, హెవీ డ్రైవింగ్ యందు శిక్షణ ఇప్పించి, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ జారీచేయిస్తామని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ డిపో మేనేజర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి:

### ప్రధానోపాధ్యాయులు యనమల కోటిరెడ్డి



మధిరఏప్రిల్ 15 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు ప్రాథమిక పాఠశాలవిద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యరమల కోటారెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఆ పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో నుండే క్రమశిక్షణ కలిగి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత రాజ్యలక్ష్మి రామకృష్ణ శోభారాణి నాగమణి భారతి రమ్య ఎస్ఎంసి చైర్మన్ ప్రకాశరావు పాల్గొన్నారు.

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు సిపిఎం, తెలుగుదేశం, ఎన్నారై సంఘీభావం



బోనకల్, ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి: ప్రజాసమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ శాసనసభ పక్ష నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మంగళవారం లక్ష్మీపురం గ్రామంలో సిపిఎం, తెలుగుదేశం, పార్టీల నాయకులు, ఎన్నారై ఇరుగు మధు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, మైనేని కవి, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, సిపిఎం జిల్లా నాయకులు గ్రామ ఉపసర్పంచ్ గుట్టూరి ఉమా, గ్రామ శాఖ కార్యదర్శి గుట్టూరి వెంకన్న, నాగేశ్వరరావు, కృష్ణారావు, పన్నీరు వెంకటేశ్వరరావు, పత్తి రాధాకృష్ణ, ఇరుగు మనీలా పాదయాత్రలో పాల్గొని సీఎల్పీ నేత అడుగులో అడుగు వేస్తూ పాదయాత్రలో కదం తొక్కారు.

## వైద్యులు, మెడికల్ సిబ్బందిపై దాడులు ఆపాలి

### టి మాస్ చైర్మన్ డాక్టర్ సాధుసత్యనాథన్




వికారాబాద్ బ్యూరో 12 ఏప్రిల్ ప్రజా పాలన : వైద్యులు మెడికల్ మెడికల్ సిబ్బంది పై దాడులు ఆపాలని టీ మాస్ చైర్మన్ డాక్టర్ సాధుసత్యనాథన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ సాధు సత్యనాథన్ ఆసుపత్రి ఆవరణలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు చేసే చికిత్సలో కావాలని ఏ తప్పు చేయలేదని గుర్తు చేశారు. వైద్యులు కూడా మానవ మాత్రులేనని పేర్కొన్నారు. రోగులకు వైద్యులు చేసే సేవలు అమోఘం అని వెల్లడించారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా వైద్య సేవలు అందించారని స్పష్టం చేశారు. ది లైట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు తుప్ప ఆనంద్ మాట్లాడుతూ వైద్యులపై జరుగుతున్న దాడులకు భయపడి నూతన వైద్య విద్యార్థులు గైనకాలజిస్ట్ నేర్చుకోవడంలో వెనుకంజ వేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరంగా వైద్యులకు మెడికల్ సిబ్బంది కి తగు రక్షణ వ్యవస్థను పకడ్బందీగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. వైద్యులు భగవంతునితో సమానంగా చూసే ఈ రోజులలో దాడులు చేసి ఆత్మహత్యలు చేసుకునే విధంగా చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో బి వి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు వెంకట్ రాములు బషీర్ సిపిఎం ప్రధాన కార్యదర్శి మల్లేశం రాజలింగం డాక్టర్ శాంతప్ప శంకర్ రత్నం ఎర్రవల్లి రవీందర్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పండించిన ప్రతి పంటని కొంటా అన్నావు, మరి ఇప్పుడు ఏమైంది: మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేది 12 ప్రజాపాలన ప్రతినిధి.: పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, కరెంట్, నిత్యావసరాల ధరలు తగించాలని మహా ధర్నాకార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేసిన అవినీతితో పది యేండ్లు రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లు కొనొన్నారు. ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన అవినీతిని . బయటపెడతామని ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి చేసిన కబ్జాలు, దారులను, త్వరలో బయట పెడతాం, మా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే, రాష్ట్రాన్ని ఏలుతున్న కేసిఆర్ , స్థానిక ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఇద్దరు జైలుకి వెళ్లడం ఖాయమని ఎద్దేవా చేశారు పెంచిన ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ నేతలు ఈసీ శేఖర్ గౌడ్,కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చామ కృష్ణ రెడ్డి, అధిబాట్ల మున్సిపల్ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జడల రవీందర్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ, ఆకుల మమత ఆనంద్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు,

# ఏప్రిల్ 14న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే కామ్రేడ్ జార్జిరెడ్డి 50వ వర్ధంతి సభను జయప్రదం చేయండి




పాలేరు ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి : పీ.డీ.ఎస్.యు వ్యవస్థాపకుడు , ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 50వ వర్ధంతి సభ ఏప్రిల్ 14న ఉస్మానియా యూనివర్సిటీలో పీ.డీ.ఎస్.యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని , ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . కామ్రేడ్ జార్జి రెడ్డి 1972లో ఉస్మానియా యూనివర్సిటీ లో ఉన్న అగ్రకుల పెత్తందారీ అరాచక శక్తులకు వ్యతిరేకంగా ఉస్మానియు యూనివర్సిటీలో పేద , బడుగు , బలహీన వర్గాల విద్యార్థుల పక్షాన పోరాడారు . ఆనాడు క్యాంపస్ లో ఉన్న మతోన్మాద అరాచక శక్తులు అమ్మాయిలను కూడా హింసించే వారని , లైంగికంగా వేధించే వారిని , ఈ అరాచక శక్తులకు వ్యతిరేకంగా విద్యార్థులను కూడాగట్టి పోరాటం చేసి అతి తక్కువ కాలంలోనే విద్యార్థులకు నాయకుడిగా ఎదిగారని , కామ్రేడ్ జార్జ్ రెడ్డి న్యూక్లియర్ ఫిజిక్స్లో గోల్డ్మెడల్ లిస్ట్ , కిక్ బాక్సింగ్ లో ఛాంపియన్ , కామ్రేడ్ జార్జి రెడ్డి అశేషమైన పీడిత విద్యార్థుల ఆదరణ పొంది క్యాంపస్ లో జరుగుతున్న విద్యార్థి సంఘం ఎన్నికల్లో జార్జ్ అనుచరులు గెలుపొందారు . కామ్రేడ్ జార్జి రెడ్డి యూనివర్సిటీలో ఉంటే తమ అరాచకాలు సాగవని గ్రహించిన మతోన్మాదులు ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్నికల్లో ప్రచారం చేసి వస్తున్నా జార్జ్ రెడ్డి కత్తులతో నరికి ఏప్రిల్ 14 1972 న అతి కిరాతకంగా చంపారు . కామ్రేడ్ జార్జి రెడ్డి అందరికీ ఉచితమైన నాణ్యమైన విద్యను అందించాలని పోరాడారు . కుల మత దోపిడి అణచివేత లేని సమాజాన్ని సమ సమాజాన్ని కలలుకన్నాడు . నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జార్జిరెడ్డి ఆశయాలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయి. విద్యను మరింత కార్పొరేటీకరణ , కాషాయీకరణ చేస్తూ పేద విద్యార్థులకు విద్యకు దూరం చేస్తున్నాయి . విద్యారంగంలో అశాస్త్రీయమైన భావజాలం నింపుతూ మూఢనమ్మకాలు పెంపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చింది . కెసిఆర్ ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీలు తీసుకొచ్చి ఉన్నత విద్యా రంగాన్ని కార్పొరేటర్ కు తాకట్టు పెట్టింది . ఉద్యమ ఆకాంక్షలకు వ్యతిరేకంగా పనిచేస్తుంది . లక్షా 90 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని పిఆర్సి నివేదికలో బిశ్వాల్ కమిటీ నివేదిక ఇచ్చింది . కానీ 90 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం నిరుద్యోగులను మరోసారి మోసం చేయడమే . ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేయాలని అని నూతన ఉద్యోగాలను కల్పించాలని , నిరుద్యోగ సమస్యతో చనిపోయిన విద్యార్థులకు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు క్రాంతి మస్తాన్ నాయకులు ఉపేందర్ , లక్ష్మీనారాయణ , పౌరహక్కుల నాయకులు షరీఫ్ , రవి, ఖాదర తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో ఖాళీగా ఉన్న స్థానిక సంస్థలకు ఎన్నికలు

## జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్



వికారాబాద్ బ్యూరో 12 ఏప్రిల్ ప్రజాపాలన : జిల్లాలో ఖాళీగా ఉన్న స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా అర్హులైన వారు ఓటరు నమోదుకై దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ కారణాల వల్ల ఖాళీలు ఏర్పడ్డ ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహించనున్నట్లు అడిషనల్ కలెక్టర్ తెలిపారు. నూతనంగా ఓటరు నమోదు చేసుకోవడమే కాకుండా ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే కూడా సరిచేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో మరణించిన వారి పేర్లు ఉన్నట్లయితే తొలగించేందుకు సూచించ వలసిందిగా తెలిపారు. ఓటరు జాబితాలను ఏప్రిల్ 13న ఎంపీడీవో కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందని ఏవైనా మార్పులు, చేర్పులు ఉంటే సంబంధిత అధికారిని సంప్రదించి సూచించ వలసిందిగా తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన, ఓటమి చెందిన అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికలకు సంబంధించిన ఖర్చుల వివరాలను సమర్పించాలని సూచించారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఖర్చుల వివరాలు సమర్పించని ఎడల వారిని ఎన్నికల కమిషన్ అనర్హులుగా ప్రకటించడం జరుగుతుంది అనే విషయంపై ఎన్నికల్లో పాల్గొనే వారికి అవగాహన కల్పించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. జిల్లాలో 18 మండలాల్లోని 566 గ్రామ పంచాయతీలుండగా 187 గ్రామ పంచాయతీల పరిధిలో ఖాళీలుగా ఏర్పడ్డ 9 ఎంపీటీసీలు, 9 సర్పంచులు, 335 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. లిబంట్వారంలి మండలంలో 2 వార్డులు, బషీరాబాద్ మండలంలి 1 సర్పంచ్, 8 వార్డులు, 1 ఎంపీటీసీ, లిబొమ్మరసిపేట్లి 8 వార్డులు, లిదారూర్లి 69 వార్డులు, 4 ఎంపీటీసీలు, దోమలి 9వ వార్డులు, 1 ఎంపిటిసి, లిదౌలతాబాద్లి 1 సర్పంచ్, 5 వార్డులు, కొడంగల్ 5 వార్డులు, 1 ఎంపిటిసి, లికోట్ పల్లిలి 1 వార్డు, లికుల్కచర్లలి 1 సర్పంచ్, 15 వార్డులు, 1 ఎంపిటిసి, లిమర్పల్లిలి 8 వార్డులు, లిమోమిన్ పేట్లి 68 వార్డులు, లినవాబు పేట్లి 41 వార్డులు, 1 ఎంపీటీసీ, లిపరిగిలి 1 సర్పంచ్, 10 వార్డులు, లిపెద్దేముల్లి 1 సర్పంచ్, 64 వార్డులు, లిపూడూరులి 1 సర్పంచ్, 4 వార్డులు, లితాండూరులి 3 వార్డులు, లివికారాబాద్లి 1 సర్పంచ్, 10 వార్డులు, లియాలాల్లి 2 సర్పంచులు, 5 వార్డులో ఎన్నికలు జరుగనున్నట్లు ఆడిషన్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాజేంద్ర ప్రసాద్, ఎన్నికల విభాగం తహసిల్దార్ శ్రీధర్, పెద్ది అంజయ్య (బిఎస్పి), మహేష్ కుమార్ (కాంగ్రెస్), మిర్జా ఫేరోజ్ బేగ్ (ఏఐఎంఐఎం), గోపాల్ రెడ్డి, పీర్ మహమ్మద్ (సిపిఐ), మయూర్ సర్సర్ (ఎస్ఎఫ్ బి) లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిరక్షేత్ర స్థాయి పర్యటన




మధిర ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కలిసి పుణ్యక్షేత్రం దేవాలయాన్ని సందర్శించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలోఫ ల్లీ గుట్ట క్షేత్రస్థాయి పర్యటన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ దేవాలయం చరిత్ర గురించి ప్రభుత్వ డిగ్రీ విద్యార్థుల తో విశేషాలు తెలుసుకున్న విద్యార్థినిమండలం పిల్లి గుట్ట క్షేత్రాన్ని ఈ సందర్భంగా సందర్శించడం జరిగింది.పిల్లి గుట్ట క్షేత్రం యొక్క ప్రాశస్త్యం మరియు నామౌచిత్యం గూర్చి తెలుగు అధ్యాపకురాలు శ్రీమతి ఇందిర విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. క్షేత్ర స్థాయి పర్యటన కార్యక్రమమును కళాశాల ప్రిన్సిపల శాస్త్రి ప్రారంభించారు .కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రవి , అధ్యాపకులు అరుణ ,సుజాత , లక్ష్మీనారాయణ, వీరన్న, అఫ్రోజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# గంజాయి సరఫరా కేసులో నాంపల్లి కోర్టు కీలక తీర్పు



హైదరాబాద్: నాంపల్లి కోర్టు కీలక తీర్పు వెలువరించింది. గంజాయి సరఫరా కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించినట్లు నాంపల్లి కోర్టు తెలిపింది. నదీమ్‌కు 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించినట్లు నాంపల్లి కోర్టు పేర్కొంది. 2020 ఆగస్ట్ 20న పతంగి టోల్‌ప్లాజా దగ్గర 1425 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 2020 ఆగస్ట్ 21న నిందితుడు నదీమ్‌ను డీఆర్ఐ అరెస్ట్ చేసింది.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 12 ఏప్రిల్ ప్రజాపాలన : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కొసం ఉద్దేశించి మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ నిఖిల పరిగి మండలంలోని రూప్ ఖాన్ పేట, సుల్తాన్ పూర్, బసిరెడ్డిపల్లి గ్రామాల పాఠశాలలను, నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూప్ ఖాన్ పేట ఉన్నత పాఠశాలకు సంబంధించిన ఫ్లోరింగ్, విద్యుదికరణ, తలుపులు, కిటికీలు, ఫర్నిచర్, మరుగుదొడ్లు, పైకప్పు మరమ్మత్తులు, త్రాగు నీటి సదుపాయంతో పాటు పాఠశాలకు రంగులు వేసేందుకు అవసరమైన ఖర్చుల అంచనాలను సిద్ధం చేసి త్వరగా పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో సుందరికరణ, పచ్చదనంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా పనులను చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను పలకరించి వారి చదువు తీరును పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల భాషలో విద్యను అభ్యశించనున్నందున ఉపాధ్యాయులు విద్యార్థులను ఆంగ్ల భాషలో తీర్చి దిద్దాలన్నారు. సుల్తాన్ పూర్ పాఠశాలలో మురుగు నీరు నిలువకుండ చూడాలని సూచించారు. గ్రామ పంచాయతీ అధికారులను సంప్రదించి పారిశుధ్యం పనులను చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఉన్నత పాఠశాల భవనముపై అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారిని కోరారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి టీచర్లు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రూప్ ఖాన్ పేట్, బసిరెడ్డి పల్లి గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు. బసిరెడ్డిపల్లి నర్సరీ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంపై గ్రామ కార్యదర్శి ప్రియాంకపై కలెక్టర్ తీవ్రంగా మందలించారు. సర్పంచ్, ఎంపీవో, గ్రామ కార్యదర్శి లు పూర్తి బాధ్యతలు వహించి గ్రామానికి అవసరమైన 5 వేల మొక్కలను సిద్ధం చేయాలన్నారు. లేనిచో సర్పంచ్, గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా బసిరెడ్డిపల్లి గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వంద శాంతం టాక్స్ కలెక్షన్ చేయడం హరిగిందని, ప్రతి రోజు పారిశుధ్య పనులతో పాటు వివిధ సదుపాయముల కొసం జీపీ నిధులతో సమకుర్చడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి కలెక్టర్ కు తెలియజేసినారు. గ్రీన్ బడ్జెట్ ఖర్చు, మిగులు నిధుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిని రేణుక దేవి, డి ఆర్ డి ఓ కృష్ణన్, టిఎస్ఈడబ్ల్యూఐడిసి డిప్యూటీ ఇంజనీర్ రాజు, పరిగి తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఎంపీడీఓ శేషగిరి శర్మ, మండల విద్యాధికారి హరిశచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన పోతరాజు లాలయ్య



శేర్లింగంపల్లి (ఏప్రిల్ 12) ప్రజా పాలన -న్యూస్ :తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం హనుమకొండ అశోక హోటల్ లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ ఒక సమావేశానికి 30 జిల్లాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గా లాలయ్య చేస్తున్న సేవలను గుర్తించి అందరి కోరిక మేరకు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని నరసయ్య తెలిపారు . లాలయ్య మాట్లాడుతూ.. నాపై ఇంత బాధ్యతతో అధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఎస్సీ. ఎస్టీ. బీసీ మైనార్టీలపే జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తూ వారికి అండగా తోడుగా ఉంటానని అంబేద్కర్ సంఘం ప్రతి ఒక్కరికి తోడుగా అండగా ఉంటుందని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ఆయన తెలిపారు.

# అన్ని దానాల కన్నా నీటి దానం అదృష్టం: విప్ గాంధీ



హైదరాబాద్ మార్చి 12 వెలుగు జ్యోతి శేరిలింగంపల్లి న్యూస్: గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి లోని రంగనాథ స్వామి దేవాలయం ఎదురుగా తెరాస నాయకులు చంద్రమౌళి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని బాటసారులు ,వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని,ప్రజలందరూ ఉపయోగించుకోవాలని .చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచికార్యక్రమం అని వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం గొప్ప విషయం అని, అన్ని దానల కన్నా నీటి దానం చాల గొప్పదని పేర్కొనడం జరిగినది .వేసవి కాలంలో చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులు చంద్రమౌళి ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఎమ్మెల్యే గాంధీ అభినదించడం జరిగినది .అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలి వేంద్రలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ తెరాస అధ్యక్షులు రాజు నాయక్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తెరాస నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ ,సురేందర్,ఎల్లేష్, రామ స్వామి ,దేవేందర్ పాల్గొన్నారు.

# ముగిసిన పదవ తరగతి అంతర్గత రికార్డుల వెరిఫికేషన్



మధిర ఏప్రిల్ 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడుప్రభుత్వ ఆదేశాల మేరకు పదవ తరగతి అంతర్గత రికార్డుల వెరిఫికేషన్ ప్రోగ్రాం విజయవంతంగా పూర్తయిందని మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి స్కోర్ సాధించడానికి కీలకం కానున్న అంతర్గత రికార్డుల మార్కుల నమోదు ప్రక్రియ అమలుతీరును పరిశీలించిన మధిర టీం లీడర్స్ బి నాగేశ్వరరావు,ఎమ్ నారాయణ, జివిఎన్ రాజులను వారి టీమ్ మెంబర్స్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రికార్డుల వెరిఫికేషన్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయుటకు సహకరించినమధిరమండలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందిస్తూ మే చివరి వారంలో జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల వరకు నిర్విరామ కృషి చేస్తూ మంచి ఫలితాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహాదేవపురం హైస్కూల్ హెచ్ఎమ్ బి నాగేశ్వరరావు టి వి ఎం స్కూల్ హెచ్ ఎం ఎం నారాయణ, ఇల్లూరు హెచ్ఎం జీవిఎన్ రాజు లతో పాటు వెరిఫికేషన్ టీమ్ మెంబెర్స్ కోట జయరాజు, ఆర్ విజయ శ్రీ, బివిబిఎన్ ఎమ్ శర్మ , సాదం వెంకటేశ్వరరావు, అహ్మద్ ఖాన్, సంగమేశ్వర రావు, సంక్రాంతి శ్రీనివాసరావు, అబ్దుల్ బక్షి,మేడేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# తిరుమలకు భక్తుల పాదయాత్ర



పాలేరు ఏప్రిల్ 12 ప్రజాపాలన ప్రతినిధి. :నేలకొండపల్లి:మండల పరిధి లోని ఆరెగూడెం గ్రామం నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు మంగళవారం పాదయాత్రగా తిరుమలకు భయలుదేరారు.పాడిపంటలు సమృద్ధిగా పండి తమ ఊరి ప్రజలు,రైతులు సుఖశాంతులతో బాగుండాలనే సంకల్పంతో ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.ఇంగువ రామకృష్ణ పూజారి నేతృత్వంలో యాత్ర కొనసాగుతుంది.ఈ పాదయాత్రను సర్పంచ్ దొనకొండ రామకృష్ణ,డిసిఎంస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఎంపిటిసి రేగూరి వాసవీ ప్రారంభించారు. తొలుత గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.30 మంది భక్తులతో పాదయాత్ర ఈ నెల 27 తిరుమలకు చేరుకుంటుందని అన్నారు, ఈ పాదయాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పూజారి దివాకర్, రేగురి హనుమంతరావు, కొత్తా రమేష్, కొత్తా జనార్ధన్ రావు, దోసపాటి శేఖర్, ఈగా అనిల్, తెల్లకుల జయశ్రీ,డివిఎల్ తో పాటు అరెగూడెం గ్రామా పెద్దలు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ

## జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి



వికారాబాద్ బ్యూరో 12 ఏప్రిల్ ప్రజా పాలన : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జారీ చేయనున్న వివిధ ఉద్యోగ నియామక నోటిఫికేషన్ లో భాగంగా మైనారిటీ సంక్షేమ శాఖ, వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ నిరుద్యోగ యువతి యువకులకు గ్రూప్ -1 నుండి గ్రూప్ -4 వరకు పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇవ్వబడునని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి శిక్షణ కేంద్రము స్థానిక శ్రీ.అనంత పద్మనాభ కళాశాల (%బాూ్రా%) మరియు చిరాగ్ ఉర్దూ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ బిటిఎస్ కాలనీ శివరాంనగర్, వికారాబాద్ లలో ఏర్పాటు చేసినట్లు తెలియజేసినారు. నిష్ణాతులైన అధ్యాపకులచే శిక్షణ తరగతులు నిర్వాహించబడునని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాములకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యక్రమం, కలెక్టరేట్, బూరుగుపల్లి, రూమ్ నం. 06 లో సంప్రదించాలని తెలిపారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గొండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## సామాజిక కార్యకర్త

ఆరెస్సెస్‌లో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 'ఏకాత్మతా మానవతా వాదం' ఆనాడు నాకు బాగా నచ్చిన అంశం. అందరిలో వున్న ఆత్మ ఒక్కటే అని అనగా అందరిలో వున్న మనిషి ఒక్కడే అని భావించే తాత్వికత ఇది. నేను మనుషులందరూ సమానమే అనే అర్థంలో దీన్ని స్వీకరించాను. గురూజీ రాసిన 'బంచ్ ఆఫ్ థాట్స్', తెలుగులో 'పాంచజన్య' గ్రంథం ఎంతో ఉత్తేజ పూరితంగా వుండేది. అందులో ఆవేశం కట్టలు తెగి ప్రవహించేది. శాంతిని ఆయన నిర్వచించిన తీరు విచిత్రమైనది. యుద్ధానికి, యుద్ధానికి మధ్య వుండే విరామ కాలమే శాంతి అని ఆయన నిర్వచించాడు. ఆంధ్రమహాసభ, తెలంగాణ రైతాంగ పోరాటం 1940–51 మధ్య పుంజుకొని సాయుధ పోరాటంగా విస్తరించింది. భూస్వాములను సంగంతో సంబంధం లేకుండానే ప్రజలు ఎక్కడికక్కడ రాత్రులు తలలు తీసి హత్య చేశారు. అలాంటి కమ్యూనిస్టు పోరాటాల గురించి భూస్వాముల హత్యల గురించి, భూస్వాములు ఊర్లు విడిచి పారిపోయిన తీరు గురించి కథలు, కథలుగా చెప్పుకునే వాళ్లు. భూస్వాముల దౌర్జన్యాలను భయానకంగా వర్ణించే వాళ్లు. రజాకార్లు చేసిన దౌర్జన్యాలను, హత్యలను వింటుంటే ఒళ్లు భయంతో, వీరావేశంతో గగుర్పొడిచేది. ముస్లిమ్‌లు కనబడితే, వారి అహంకారం, అభిజాత్యం చూస్తుంటే వీళ్లే రజాకార్లు అని అనిపించేది. రజాకార్లు హిందూ మహిళలను బరిబాత (నగ్నంగా) బతుకమ్మలు ఆడించారని, వాళ్లు ఆ తరువాత బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నారని ఎంతోమంది ఆడవాళ్ళను చెరిచారని భయంకరంగా చెప్పుండే వాళ్లు. వీటిని గురించి మరింత అధ్యయనం చేసి 'వారసత్వం' కథలో చిత్రించాను. గురూజీ (ఎం.ఎస్. గోల్‌వాల్కర్) రాసిన 'బంచ్ ఆఫ్ థాట్స్' (పాంచజన్యం) పుస్తకం అనేకసార్లు చదివాను. అటల్ బిహారి వాజ్‌పేయి సంపాదకత్వంలో లక్నో నుండి 'పాంచజన్యం' పేరిట ఒక పత్రిక వస్తుండేది. దాన్ని కూడా తెప్పించేవాడిని. ఆర్గనైజర్ అనే ఇంగ్లీషు వారపత్రిక ఇంగ్లీషులో తెస్తూ, ఇంగ్లీషును వ్యతిరేకిస్తూ, హిందీ ప్రాధాన్యతను నొక్కి చెప్తుండేవారు. పి.ఎన్.ఓక్ అనే ఆయన చరిత్రకారుడుగా అనేక ముస్లిం రాజుల నిర్మాణాలను, హిందూ నిర్మాణాలు అని రాస్తుండేవాడు. ఇలా ఆర్.ఎస్.ఎస్. ప్రత్యేకంగా తనదైన సాహిత్యం అందిస్తూ ఉండేది. రాణాప్రతాప్ సింగ్‌ను, శివాజీని గొప్ప వీరులుగా స్ఫూర్తిదాతలుగా ఆటపాటల్లో ప్రచారం చేస్తుండేవాళ్ళం. హిందువులు ఎలా ఇతర మతాల వారివల్ల అనైక్యతకు గురయ్యారో చెప్తూ... అందరు కలిసి హిందూ సంఘటన శక్తిగా ఎదగడం ఎంత అవసరమో అనేక చిన్న చిన్న కథల ద్వారా, సంఘటనల ద్వారా వివరించేవాళ్ళం. చక్కని పాటలు నెలకొకటి రెండు నెలలకొకటి కొత్తవి పాడుతుండేవాళ్ళం. ఆర్.ఎస్.ఎస్. ముఖ్య శిక్షక్‌గా పని చేస్తున్నప్పుడు వేసవి సెలవుల్లో నెలరోజుల పాటు శిక్షణ కోసం వెళ్ళాలని జిల్లా ప్రచారక్ శ్రీధర్‌జీ కోరడం జరిగింది. ముందే నిరుద్యోగం. ఆర్థిక ఇబ్బందులు. రాను పోను ఐదు రూపాయలు బస్ చార్జీలు లేక కరీంనగర్‌కు వెళ్ళి ఎంప్లాయిమెంట్ కార్డు రెన్యువల్ చేయించుకోలేక ఎప్పటికప్పుడు ఎంప్లాయిమెంట్ కార్డు రద్దు అయిపోతుండేది. ఆ కాలంలో మూడు నెలలకొకసారి ఎంప్లాయిమెంట్ కార్డు రెన్యువల్ చేసుకోవాల్సి వచ్చేది. పోస్ట్‌లో రాస్తే గ్యారంటీ లేదు. రెన్యువల్ చేసేవాళ్ళు కాదు. ఉప్పులంచ శంకర్ పైసలు జమచేసుకొని వెళ్ళేసరికి ఒక్కరోజు ఆలస్యం కావడంతో ఓటీసి ట్రైనింగ్‌లో చేర్చుకోకుండా క్యాంపు వాలంటీర్‌గా పని అప్పగించారు. డిగ్రీకి ఫీజు కట్టలేదని, స్కూల్లో 15 రూ॥లు. డిపాజిట్ కట్టలేని వాన్ని, ఎంప్లాయ్‌మెంట్ కార్డు కరీంనగర్‌కు పోయి రెన్యువల్ చేసుకోలేనివాన్ని 60 రూ॥లు కట్టడం ఎలా సాధ్యం. ఈ స్థితిలో 60 రూపాయలు ఆర్ఎస్ఎస్ శిక్షణకు ఫీజు కట్టాలని శ్రీధర్‌జీ ఒత్తిడి. ఆ శిక్షణను ఒ.టి.సి. (ఆఫీసర్స్ ట్రైనింగ్ క్యాంప్) అని పిలిచేవారు. నేను పోలేను అని తెలుసు. కానీ శ్రీధర్‌జీ ఒత్తిడితో చివరిదాకా మంచిది పోతా అంటూ వాయిదా వేశాను. చివరి నిమిషంలో నేను వెళ్ళలేనని, పైసలు లేవని చెప్పాను. దాంతో శ్రీధర్‌జీ తిట్లకు లంకించుకున్నాడు. ఆయనకు వచ్చిన కోపం అలాంటిది. నాపై పెంచుకున్న ఆశ అలాంటిది. ఓటీసికి నా క్లాస్‌మెట్ ఆరవెల్లి గ్రామానికి చెందిన ఉప్పులంచ శంకర్ ఎలాగోలా ఫీజు తయారు చేసుకొని బయల్దేరాడు. ఒకరోజు ఆలస్యంగా చేరడంతో ఆయనను శిక్షణలో చేర్చుకోలేదు. ఆ నెల రోజుల పాటు ఆయనను రక్షక్ విభాగంలో వలంటీర్‌గా పని తీసుకున్నారు. నేను లేనప్పుడల్లా శంకర్ ఆరెస్సెస్ శాఖను ముఖ్య శిక్షక్‌గా నిర్వహించేవాడు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# గ్రామపంచాయతీ రికార్డులు తనిఖీ చేసిన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ బృందం



జన్నారం, రూరల్, ఏప్రిల్ 12, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ టు జే వన్ ప్రకారం తనిఖీలు కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ తెలుగు రాష్ట్రాల సోషల్ మీడియా ఇంచార్జీ అమరగొండ తిరుపతి అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించామని తెలిపారు, ఈ సందర్భంగా సిసిఆర్ బృందం మాట్లాడుతూ జన్నారం మండలం 29 గ్రామపంచాయతి మిషన్ భగీరథ త్రాగు నీరు వస్తున్నప్పటికీ అవి మురికి నీరుగా వస్తున్నాయని వాటిలో భాగంగా కావ్వాల్ గ్రామ పరిధిలో మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలకు వస్తున్నప్పటికీ కవ్వాల్ గ్రామానికి ఇప్పటి వరకు రానియెడల ఆ యొక్క గ్రామపంచాయతీ సంపదలో నుండి బోరింగు రిపేర్, కుళాయి పంపు ఇతరత్రా రూపాయాలలో అక్రమంగా దాదాపు 7.5 ఎడు లక్షల యాబై రూపాయల వరకు వృధా కర్చు చేసినట్లు కౌన్సిల్ పర్ సిటిజన్ రైట్స్ బృందం పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ త్రాగు నీరు వచ్చినట్లైతే ఈ యొక్క సొమ్ము గ్రామ అభివృద్ధికి తోడ్పడి ఉండేదని సిసిఆర్ బృందం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పల్లె ప్రగతి వనం,శ్మశానవాటిక ,డంపింగ్ యార్డ్ పేరట లక్షల రూపాయలు వచ్చినప్పటికీ అవి ఏమి ఉపయోగంలో లేకపోవడం గమనార్హం, ఈ గ్రామపంచాయతీకిస్మశాన వాటిక నాడు ఏప్రిల్ 30 2021 ఓపినింగ్ అయినప్పటికీ ఇప్పటివరకు 21 మరణాలు జరిగిన పూర్తి సదుపాయం లేకపోవడం తో పగుళ్లు తేలి నిరుపయోగంగా ఉన్నదని సిసిఆర్ బృందం అన్నారు, పల్లె ప్రగతి వనం గ్రామ చెరువు శికం భూమీలో ఉండటంతో మొక్కల పెరుగుదల కాకుండా నీటిలో మునిగి చనిపోతున్నాయని సిసిఆర్ బృందం పేర్కొన్నారు, గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డు గుట్ట బోరు పైన ఉండటంతో నిరుపయోగంగా పడిఉన్నదని సిసిఆర్ బృందం తెలిపారు, ప్రభుత్వాలు ప్రజల శ్రేయస్సు కొరకు మంచి పథకాలను ప్రవేశపెడితే గ్రామ పాలకులు సరియైన విధంగా వినియ్యోగింతలో విపలం చేస్తున్నారని సిసిఆర్ బృందం వాపోయారు, ఈ బృందం సేకరించిన సమాచారాన్ని త్వరలోనే పై అధికారులకు పిర్యాదు ఇస్తామనిఇస్తామని అన్నారు, ఈ కార్యాక్రమంలో కవ్వాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎజస్, కవ్వాల్ సర్పంచ్ రాథోడ్ లక్ష్మికలిరం, మంచిర్యాల జిల్లా, జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్లు జంగిల్ సాగర్, కే నరేష్, రాగుల రవి, స్వామి, పి శేకర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ధరల పెరుగుదలకు నిరసన



వైరా :నియోజకవర్గ మండల కేంద్రంలో లిప్రజల పక్షాన పెరిగిన గ్యాస్,డీజిల్,పెట్రోల్ మరియు విద్యుత్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల పై మరియు ధాన్యం కొనుగోలు చేయాలనిలి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునురి సీతారాములు అధ్యక్షతన నిరశన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లిఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ,దాసరి దానియేలు, వడ్డే నారాయణ, రాంపుడి రోశయ్య, సిరిపురం ఎంపిటిసి సభ్యులు మట్టురి కృష్ణారావు,సంతోష్,నున్న కృష్ణయ్య, మంగిలాల్,పొట్లపల్లి శ్రీను, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్,చిన్న స్వామి,ఎంపీటీసీ సభ్యులు లచ్చి రామ్, అఫ్సర్, వైరా మున్సిపాలిటీ రెండోవార్డు సభ్యులు బత్తుల గీత,15 వా వార్డు సభ్యులు గుడిపుడి సురేష్,హర్షనాయక్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు పదిమల పుష్పాలత,గద్దె నీరజ, యాడ్లపల్లి వనిజ, బనోత్ సక్కుబాయి, పొడపాటి లక్ష్మి, మట్టురి ఝాన్సీ,ఎదునురి సీత,పొదిలి హరినాథ్, పాలేటి నరసింహారావు, పాటి నరసియ్య, బోళ్ళ గాంగరావు,గొల్లపూడి కృష్ణారావు,మోదుగు మురళీ,దేవభక్తిని అర్జున్ రావు, కొలికొండ వీరభద్రం,కురకుల ప్రసాద్,తోటకూర జగ్గయ్య,బొర్రా గోవిందా రావు, దులిపాళ్ళ కిషోర్,తాళ్లూరి రాంబాబు,చిన్నగోపతి సర్పంచ్ జిల్లా మహేష్, పనితీ శీను,నడిపి,దర్జీ చెన్నారావు,గుడివాడ వెంకటేశ్వర్లు,వెన్నం వెంకట కోటిరెడ్డి, పువ్వాళ్ళ రాము,కన్నెగంటి నగేష్,పమ్మి వెంకయ్య, దొంత్తేబోయిన,వీరభద్రం,వేల్పుల భారత్, తా వసంత రావు, సంపసాల శీను, కంపాల్లి గోపి,పసుపులేటి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో జరుగు గిరిజన సంఘం రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయండి



వైరా : భూక్యా వీరభద్రం వైరా:-12-4-2022,బిరాష్ట్రంలో గిరిజనుల సమస్యలపై భవిష్యత్ పోరాటాల రూపకల్పన చేయడం కోసం ఈనెల 24, 25.న వైరా కేంద్రంగా తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సమావేశాలు జరుగుతాయని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు గిరిజన సంఘం వైరా నియోజకవర్గ సమావేశం స్థానిక బోడేపూడి భవన్ లో జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజన జనాభా 10 శాతం పైబడి ఉన్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా కాలయాపనతో గిరిజనులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు పోడు భూములు సాగు చేసిన గిరిజనులు పెద్దలు ప్రజలకు హక్కు పత్రాలు ఇవ్వకుండా అటవీ శాఖ అధికారులతో దాడులు చేయించడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు తండాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వైరాలో గిరిజన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు గిరిజన సంఘం రాష్ట్ర సమావేశాలు విజయవంతం కై అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు, సమావేశంలో గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా కృష్ణా నాయక్ నియోజకవర్గ నాయకులు తేజావత్ సీత రాములు తేజావత్ కృష్ణ కాంత్ బానోతు హరిచంద్ రాము తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



మధిర ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు పెంచిన గ్యాస్, పెట్రోల్, కరెంట్ ధరలకు నిరసనగా ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. విచ్చలవిడిగా ధరలు పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి అని వరి కొనుగోలు చేయకుండా గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ లాగా దొంగ నిరసన దీక్షలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని వెంటనే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధనికుమార్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఫయాజ్, షేక్ జహంగీర్, ఐఎన్టియుసి అధ్యక్షులు షేక్ బాజీ, ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీ, పట్టణ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్,కాంగ్రెస్ మహిళ నాయకులు తోమకుల రమ, లక్ష్మీస్వాతి,అరుణ,జానకి,స్వాతీ,లురదమ్మ, డివిజన్ కమిటీ అధ్యక్షులు మొదలగు వారు పాల్గొన్నారు.

# సేవా రత్న అవార్డును ప్రధానం

**హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ కోన నరసింహ రావు**



మధిర ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి : మున్సిపాలిటీ పరిధిలో మధిర వాని సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లో జరిగిన న్యూ లైఫ్ తిలోజికల్ ఆఫ్ యూనవర్సిటీ వారి నేషనల్ అవార్డు ప్రదానం కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మధిర కు చెందిన హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ లికోన నరసింహారావులి కి యూనివర్సిటీ ఫౌండర్ జోసఫ్ పాలంగి చేతుల మీదగా లిసేవ రత్న పురస్కారంలి గోల్డ్ మెడల్ అందించారు ఈ అవార్డు రావడం పట్ల. పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్ స్వాతి కృష్ణ మరియు యూనివర్సిటీ బృందం పాల్గొన్నది.

## ముఖ్వా ముఖేష్ జన్మదినం సందర్భంగా ఆతుకూరు ఆంజనేయ స్వామి గుడి అన్నదానం



మధిర ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు ఆంజనేయ స్వామి గుడి దగ్గర దాతము వ్వ రామకృష్ణ వారి కుమారుడు ముఖేష్ యూఎస్ ఏ పుట్టినరోజు సందర్భంగా మహా అన్నదానం ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని ముఖేష్ పుట్టినరోజు సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్ల హాయ్ తో ఉండాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మన మధ్య లేకపోయినా అమెరికాలో ఉంటూ పై చదువుల కొరకు వెళ్లిన ముఖేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు అన్నదాన కార్యక్రమం చేయటం శుభ దినం అంటూ పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు ముఖేష్ కి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెలగపూడి హనుమంతరావు, డాల్ కృష్ణల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో ఎదలకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మధిర సేవాసమితి నిర్వాహకులు పల్లబోతు ప్రసాద్,కొమిటీడీ శ్రీనివాసరావు, కుర్రా అప్పారావు,కళ్యాణపు రాజా,చీదిరాల సత్యనారాయణ, మాచర్ల శ్రీనివాసరావు, జమ్ముల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతు సైకిల్ యాత్ర



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 12 ప్రజపాలన ప్రతినిధి : ఉదయం 7 గంటలకు జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయం నుండి నేను నా నాయకుడు అను నినాదంతో తెలంగాణ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు పొగాకు జయరాం చందర్ సైకిల్ యాత్ర ద్వారా విజయవాడకి వెళ్లి మాజీ ముఖ్య మంత్రి వర్యులు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి పుట్టినరోజు సందర్భంగా చేపట్టిన సైకిల్ యాత్ర విజయవంతం చేయాలని కోరుకుంటు ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కాంసెన్సీ టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి జలమోని రవీందర్ అబ్దుల్లాపూర్మెట్ టీడీపీ మండల అధ్యక్షులు బాలబ్రాహ్మాచారీ తెలుగు యువత నాయకులు హరీష్ పెద్దాంబర్పేట్ మున్సిపల్ నాయకులు జక్కా రంగారెడ్డి,మోసిన్ తదితర నాయకులు పాల్గొని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో స్వాగతం పలికారు.

## ఇబ్రహీంపట్నం నుండి హైదరాబాదు బయలుదేరిన బైక్ ర్యాలీ



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 12ప్రజాపాలన ప్రతినిధి : భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా జన యుధబెరి సభకు నియోజక వర్గ ఇంఛార్జి ముత్యాల శివకృష్ణ ఆధ్వర్యంలో 20 వాహనాలలో సుమారుగా 200 మంది తరలివెళ్లినరు... అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రయాణం ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో యాచారం మండల ఇంఛార్జి కోము మహేశ్, ములి మహేశ్ ఇబ్రహీంపట్నం మండల ఇంఛార్జి రమగల్ల శ్రీను,బాలకిషన్, సతయ్య, మనోహర్, కిషోర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మురిమడుగు జిపిలో మూడవ వార్డుకు ఉప ఎన్నిక

జన్నారం రూరల్, ఏప్రిల్ 12, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మురిమడుగు గ్రామ పంచాయతీ మూడవ వార్డుకు ఉప ఎన్నిక జరుగుతుందని స్థానిక ఎంపిడిఒ అరుణారాణి తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామ పంచాయతిలోని 3వ వార్డుకు ఆకస్మిక సాధారణ ఉప ఎన్నికలు జరుపుటకుగాను డ్రాఫ్ట్ ఓటర్ల జాబితపై తేదీ 13/04/2022 రోజున మధ్యాహ్నం 12.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము జన్నారం నందు వివిధ పార్టీల మండల అధ్యక్షులకు సమస్త జన్నారం మండల కేంద్రంలో సమావేశం వుంటుందని సకాలములో హాజరుకాగలరని అమె కోరారు,



# కిక్కివ్వని మెగా హీరో పంచ్



టాలీవుడ్ చిత్రాలకు ఇప్పుడు దేశ వ్యాప్తంగా భారీ క్రేజ్ ఏర్పడింది. మార్కెట్ కూడా రికార్డు స్థాయిలో జరుగుతుండటంతో మన హీరోలు అత్యధికంగా భారీ బడ్జెట్ చిత్రాలకే ప్రాధాన్యతనిస్తున్నారు. అంతే కాకుండా తమని అభిమానించే ప్రేక్షకులు అభిమానుల కోసం ఎలాంటి ప్రయోగాలైనా చేయడానికి వెనుకాగటం లేదు. అంతే కాకుండా స్టోరీ డిమాండ్ మేరకు ఎంత రిస్క్ అయినా సరే భరించడానికి ముందు కొస్తున్నారు. ఇక నచ్చిన పాత్ర కోసం అది డీ గ్లామర్ రోల్ అయినా సరే దాని కోసం ఎంత వరకు శ్రమించాలో అంత వరకు శ్రమిస్తున్నారు.ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఓ విధంగా చెప్పాలంటే ఒళ్లు హూనం చేసుకుంటున్నారు. ఇటీవల స్టైలిష్ స్టార్ గా పేరు తెచ్చుకున్న బన్నీ 'పుష్ప' చిత్రం కోసం డీ గ్లామర్ పాత్రలో నటించి చాలా వరకు అడవుల్లో పుష్పరాజ్ పాత్ర కోసం చాలా శ్రమించారు. గత ఏడాది విడుదలైన ఈ చిత్రం పాన్ ఇండియా వైడ్ గా బ్లాక్ బస్టర్ గా నిలవడంతో బన్నీ శ్రమ ఫలించింది. ఆయనని అనూహ్యంగా పాన్ ఇండియా స్టార్ గా నిలబెట్టింది.ఇదే తరహాలో క్యారెక్టర్ డిమాండ్ ని బట్టి మెగా హీరో వరుణ్ తేజ్ కఠోరంగా శ్రమించి చేసిన చిత్రం 'గని'. బాక్సింగ్ డ్రామాగా రూపొందిన ఈ చిత్రం కోసం బాక్సర్ లుక్ లోకి రావడానికి వరున్ తేజ్ చాలా శ్రమించారు. కొంత కాలం ప్రత్యేకంగా బాక్సింగ్ లో శిక్షణ కూడా తీసుకున్నారు. భారీ అంచనాలు పెట్టుకుని ఒళ్లు హూనం చేసుకుని నటించిన ఈ చిత్రం ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశకు గురిచేసింది. తొలి రోజు తొలి షో నుంచే ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ వినిపించలేదు. విడుదలైన అన్ని చోట్ల నుంచి యునానిమస్ గా ఈ మూవీకి డివైడ్ టాక్ వినిపించి షాకిచ్చింది.ఏప్రిల్ 8న బారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం 3 రోజులకు గానూ సాధించిన వసూళ్లు ట్రేడ్ వర్గాలతో పాటు మేకర్స్ కి షాకిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రానికి దాదాపుగా 4 కోట్లకు మించి షేర్ రాకపోవడం భారీ షాక్ గా చెబుతున్నారు. దాదాపు భారీ స్టార్ కాస్టింగ్ తో 30 కోట్ల బడ్జెట్ తో ఈ మూవీని నిర్మించారని వార్తలు వినిపిస్తున్నాయి. అలాంటి ఈ మూవీ కేవలం 4 కోట్ల షేర్ ని మాత్రమే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాబట్టడం పలువురిని విస్మయానికి గురిచేస్తోంది.కిరణ్ కొర్రపాటి దర్శకుడిగా పరిచయమైన ఈ చిత్రాన్ని అల్లు బాబీ సిద్దూ ముద్ద నిర్మించారు. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్ర బిజినెస్ భారీ స్థాయిలోనే జరిగినా ఆ స్థాయిలో వసూళ్లని రాబట్టలేకపోవడంతో ఈ చిత్రాన్ని రిలీజ్ చేసిన డిస్ట్రిబ్యూటర్లకు భారీ నష్టాలు రావడం ఖాయం అనే కామెంట్ లు ట్రేడ్ సర్కిల్స్ లో వినిపిస్తున్నాయి. ఈ సినిమాకు సంబంధించి వసూళ్ల పరిస్థితి ఇలా వుంటే తాజాగా ఈ చిత్రానిక ఇమరో బిగ్ షాక్ తగలబోతోంది.ఇప్పటికే ఈ మూవీ ని కొన్ని థియేటర్లలో నుంచి తొలగిస్తున్నారు. బుధవారం విజయ్ 'బీస్ట్' రిలీజ్ కాబోతుండగా.. మరో రెండు రోజుల్లో 'కేజీఎఫ్ చాప్టర్ 2' రిలీజ్ కానున్న నేపథ్యంలో మరిన్ని థియేటర్ల నుంచి 'గని' చిత్రాన్ని తొలగించి ఆ థియేటర్లని ఈ రెండు చిత్రాలకు కేటాయిస్తున్నారట. ఇది నిజంగా వరుణ్ తేజ్ ఫ్యాన్స్ కి చేదు వార్తే అని ఈ రెండు సినిమాతో 'గని' కలెక్షన్స్ చాలా వరకు డ్రాప్ కావడం ఖాయం అని అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు.

# ఆలియా పెళ్లి కోసం ప్రత్యేక విమానంలో 'ఆర్ఆర్ఆర్'



బాలీవుడ్ మీడియా తో పాటు దేశ వ్యాప్తంగా అందరి దృష్టి కూడా ఇప్పుడు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ పై ఉంది. బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్.. ఆలియా భట్ పెళ్లి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొద్ది మంది ప్రముఖులు మరియు సన్నిహితుల సమక్షంలో ఈ వివాహం జరుగబోతుంది. ఈనెల 14వ తారీకున పెళ్లికి ముహూర్తం ఖరారు చేసినట్లుగా కూడా తెలుస్తోంది.మీడియాకు అనుమతి ఇవ్వని ఈ పెళ్లికి సౌత్ సినిమా ఇండస్ట్రీ నుండి కూడా కొందరు వెళ్లబోతున్నట్లుగా తెలుస్తోంది. వారిలో ప్రధానంగా ఆర్ ఆర్ ఆర్ టీమ్ ఉందని సమాచారం అందుతోంది. ముంబయికి ప్రత్యేక విమానం లో రాజమౌళి.. రామ్ చరణ్.. ఎన్టీఆర్ వెళ్లనున్నారని.. వీరితో పాటు నిర్మాత దానయ్యకు కూడా పెళ్లి ఆహ్వాన పత్రిక అందిందనే వార్తలు వినిపిస్తున్నాయి.ఆర్ ఆర్ ఆర్ సినిమా లో నటించిన ఆలియా భట్ కు చరణ్ మరియు ఎన్టీఆర్ లో సన్నిహిత్యం ఏర్పడింది. అంతే కాకుండా రాజమౌళి అంటే ఆలియాకు బాహుబలి సమయం నుండే అభిమానం. అందుకే తన పెళ్లికి వారిని ఆహ్వానించినట్లుగా తెలుస్తోంది. పెళ్లికి ఇంకా బాలీవుడ్ నుండి ప్రముఖ నటీ నటులు హాజరు అవ్వబోతున్నట్లుగా కూడా సమాచారం అందుతోంది.బాలీవుడ్ తో పాటు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న ఆలియా భట్ పెళ్లి అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ పెళ్లి వేడుక జరుగబోతుంది. ఇక పెళ్లి తర్వాత తాజ్ మహల్ హోటల్ లో భారీ ఎత్తున రిసెప్షన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. ఆలియా భట్ మరియు రణబీర్ కపూర్ ల ప్రేమ వ్యవహారం గత మూడు నాలుగు సంవత్సరాలుగా సాగుతుంది. రణబీర్ కపూర్ గతంలో పలువురు హీరోయిన్స్ తో ప్రేమలో పడ్డట్లుగా ప్రచారం జరిగింది. వివిధ కారణాల వల్ల ఆ ప్రేమ వ్యవహారాలు మధ్యలోనే ముగిశాయి. కాని ఆలియా భట్ తో మాత్రం ఈయన ప్రేమ వ్యవహారం చాలా సీరియస్ గా సాగింది. పెద్ద ఎత్తున వీరిద్దరి ప్రేమ గురించి కూడా పుకార్లు షికార్లు చేశాయి.కాని వీరిద్దరి ప్రేమ పెళ్లి వరకు దారి తీసింది. సౌత్ సినీ ఇండస్ట్రీ నుండి రామ్ చరణ్.. ఎన్టీఆర్ మరియు రాజమౌళి వెళ్లడం కన్ఫర్మ్ అంటూ ప్రచారం జరుగుతుంది. కాని అధికారికంగా మాత్రం ఎలాంటి క్లారిటీ లేదు.

# చరణ్ మంచి మనసుకి ఇదో నిదర్శనం!



మెగాస్టార్ వారసుడిగా చరణ్ ఇండస్ట్రీకి వచ్చారు. తనకంటూ ఒక ప్రత్యేకమైన స్టైల్ ను సెట్ చేసుకుని తండ్రికి తగిన కొడుకు అనిపించుకుంటూ ముందుకు వెళుతున్నారు. హీరోగా తెరపై దానధర్మాలు చేయడం మాత్రమే కాదు నిజజీవితంలోను అదే స్థాయిలో స్పందించడం చరణ్ కి అలవాటు. తప్పసరి పరిస్థితుల్లో ఆయన సాయం కోసం వెళ్లినవారు ఉత్తచేతులతో తిరిగి రారని చెప్పుకుంటూ ఉంటారు. ఎవరైనా ఏదైనా కష్టం చెప్పుకుంటే చిరంజీవి మనసు వెంటనే కరిగిపోతుంది. అదే లక్షణం చరణ్ కి వచ్చిందని అంటూ ఉంటారు. గతంలో జానీ మాస్టర్ బిడ్డకి ఏదో అత్యవసర చికిత్స అవసరమైనప్పుడు చరణ్ వెంటనే స్పందించి అందుకు అవసరమైన ఖర్చు మొత్తాన్ని తాను భరించారు. ఇలా ఎంతోమందికి చరణ్ తన సహాయ సహకారాలను అందిస్తూ వెళుతున్నారు.అయితే ఈ విషయాలను గురించి ఆయన ఎప్పుడూ ఎవరి దగ్గరా ప్రస్తావించరు. 'మనం సైతం' నిర్వాహకుడు కాదంబరి కిరణ్ కుమార్ చరణ్ చేసిన ఒక సాయాన్ని గురించి తాజాగా ఒక విషయాన్ని బయటికి చెప్పారు. "కొంతకాలం క్రితం ఒక అసిస్టెంట్ భార్య చనిపోయింది. బిల్లు కట్టేసి శవాన్ని తీసుకుని వెళ్లమని హాస్పిటల్ సిబ్బంది చెప్పారు. అతని దగ్గర అంత డబ్బులేదు.సుకుమార్ ద్వారా ఈ విషయం తెలుసుకున్న చరణ్ వెంటనే ఆ వ్యక్తికి 2 లక్షల రూపాయల సాయం చేశారు. ఆ డబ్బుతో 'మనం సైతం' ఫౌండేషన్ ద్వారా అన్ని కార్యక్రమాలను పూర్తి చేశాము. చనిపోయిన ఆమెకి 18 నెలల పాప ఉంది. ఆ పాప పేరుతో కొంత ఫిక్డ్ డిపాజిట్ చేయడం జరిగింది. అందుకు సుకుమార్ తదితరులు తలో చేయి వేయడం జరిగింది. అలా ఆ పాప భవిష్యత్తు గురించిన ఆలోచన చేయడం జరిగిపోయింది. రీసెంట్ గా ఒక సందర్భంలో నేను చరణ్ గారికి తారసపడ్డాను. అప్పుడు చరణ్ గారు' ఆ పాప ఎలా ఉంది? ఏం చేస్తుంది? అని అడిగారు.చరణ్ గారు ఆ ఆ పాపను గుర్తుపెట్టుకుని అడగడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఏదో ఆ రోజున సాయం చేశాం .. అయిపోయింది అనుకోకుండా ఆయన అలా గుర్తుపెట్టుకుని అడగడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. బంగారు చెంచాతో పుట్టడం వేరు .. బంగారం వంటి మనసుతో బ్రతకడం వేరు. అలాంటి ఒక మంచి మనసున్న వ్యక్తి చరణ్. అందరి దృష్టికి ఆయన ఒక స్టార్ హీరోలా కనిపిస్తూ ఉండొచ్చు. కానీ నాకు మాత్రం ఆయన ఒక మంచి మనసున్న మనిషిగా .. మానవత్వం కలిగిన గొప్ప మనిషిలా కనిపిస్తూ ఉంటారు" అని చెప్పుకొచ్చారు.

# ఆ ఇమేజ్ ని యష్ క్యాష్ చేసుకోలేకపోతున్నాడా?



చాలా మంది హీరోలు కల్ట్ ఇమేజ్ కోసం ఎదురుచూస్తుంటారు. అలాంటి ఇమేజ్ తమకి రాలేదే అని ఫీలవుతుంటారు. కానీ ఊహించని రీతిలో 'కేజీఎఫ్ చాప్టర్ 1' తో దేశ వ్యాప్తంగా సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న యష్ మాత్రం ఆ ఇమేజ్ ని కాపాడుకోలేకపోతున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. 'కేజీఎఫ్ చాప్టర్ 1' 2018 డిసెంబర్ లో ఇండియా వైడ్ గా పాన్ ఇండాయా రేంజ్ లో ఐదు భాషల్లో విడుదలైంది. సంచలన విజయాన్ని సాధించింది. కల్ట్ క్లాసిక్ గా ప్రపంచ వ్యాప్తంగా వున్న సినీ లవర్స్ ని విశేషంగా ఆకట్టుకుంది. ఈ చిత్రంలో రాఖీభాయ్ గా యష్ ని ప్రజెంట్ చేసిన తీరు స్వాగ్ అతని యాటిట్యూడ్ విలన్ ల పాలిట మోన్ స్టార్ గా చూపించిన తీరు ఇండియన్ సినీ ప్రేక్షకుల మదిలో ఫినామినల్ రెస్పాన్స్ ని అందించింది. రాఖీ భాయ్గా స్క్రీన్ పై తనదైన స్టైల్ ని స్వాగ్ ని ప్రదర్శించి ట్రెండ్ సెట్ చేసిన యష్ రియల్ లైఫ్ లో ఆ క్రేజ్ ని ఇమేజ్ ని నిలబెట్టుకోలేకపోతున్నాడన్నది తాజా వాదన. ఈ మూవీతో వచ్చిన క్రేజ్ కానీ.. ఆ స్టార్ ఇమేజ్ కానీ యష్ లో ఏ మాత్రం కనిపించడం లేదు. 'కేజీఎఫ్ చాప్టర్ 2' మరో రెండు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. అ నేపథ్యంలో వరుస ప్రమోషన్స్ తో పాల్గొంటున్న యష్ మాత్రం రీల్ లైఫ్ కి పూర్తి భిన్నంగా కనిపిస్తున్నాడు. చాలా డౌన్ టు ఎర్త్ పర్సన్ లా చాలా బిడియస్తుడిలా కనిపిస్తున్నారు. ఇవన్నీ వుంటే సూపర్ స్టార్ గా నిలబడటం కష్టమే అంటున్నారు విశ్లేషకులు. ఇవన్నీ పక్కన పెడితే కన్నడలో మాత్రం యష్ సూపర్ స్టార్. కానీ ఇతర భాషల్లో మాత్రం తనని అంతా రాఖీ భాయ్ గానే చూస్తున్నారు.ఈ ఇమేజ్ నుంచి బయటపడి ప్రత్యేకంగా స్టార్ ఇమేజ్ ని దక్కించుకుంటే కానీ ఇతర భాషల్లో యష్ ని ఓ స్టార్ గా చూసే అవకాశం లేదు. ఈ మూవీ తరువాత యష్ ఎంచుకునే పాత్రలు సినిమాలతో అయినా ఆ ఇమేజ్ ని దక్కించుకుంటాడేమో చూడాలి అనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. రాఖీ భాయ్ క్యారెక్టర్ కి యష్ రియల్ క్యారెక్టర్ కి చాలా వ్యత్యాసం వుంది. ఆ క్రేజ్ ని యఫ్ రియల్ లైఫ్ లోనూ క్యారీ చేసి వుంటే ఇప్పటికే స్టార్ ఇమేజ్ ని సొంతం చేసుకునేవాడు. ఆ రేంజ్ లో కన్నడ ఇండస్ట్రీ మినహా ఇతర రాష్ట్రాల్లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ని సొంతం చేసుకుని వుంటే నిజంగా ఒక్క సినిమాతో పాన్ ఇండియా వైడ్ సూపర్ స్టార్ అయ్యేవాడు అయితే ఈ నేపథ్యంలో భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న 'కేజీఎఫ్ చాప్టర్ 2' హ్యూజ్ బ్లాక్ బస్టర్ గా నిలిస్తే మాత్రం యష్ సూపర్ స్టార్ గా పాన్ ఇండియా వైడ్ గా క్రేజ్ ని సొంతం చేసుకోవడం ఖాయం అనే వార్తలు వినిపిస్తున్నాయి.చాప్టర్ 1 హ్యూజ్ సక్సెస్ కావడంతో చాప్టర్ 2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్ 14న విడుదల కాబోతున్న ఈ మూవీ పాన్ ఇండియా స్థాయిలో రికార్డు స్థాయి విజయాన్ని సాధిస్తే యష్ నిజంగానే సూపర్ స్టార్ కావడం ఖాయం. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రానికి ఓపెనింగ్స్ కూడా దేశ వ్యాప్తంగా భారీ స్థాయిలో వుండే అవకాశం వుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే యష్ పంట పండినట్టే అంటున్నారు.

## ఫైనల్ గా "సలార్" రెండు భాగాలపై క్లారిటీ.!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ప్రస్తుతం పలు భారీ సినిమాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. వాటిలో ఇప్పుడు రిలీజ్ కి సిద్ధంగా ఉన్న బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా "కేజీయఫ్ చాప్టర్ 2" దర్శకుడు ప్రశాంత్ నీల్ తో చేస్తున్న మరో యాక్షన్ సినిమా "సలార్" కూడా ఒకటి. దీనిపై కూడా భారీ స్థాయి అంచనాలు నెలకొనగా ఈ సినిమాపై గత కొన్నాళ్ల నుంచి కొన్ని ఇంట్రెస్టింగ్ ఊహాగానాలు అయితే ఉన్నాయి.అదే ఈ సినిమాని కూడా కేజీయఫ్ లానే రెండు భాగాలుగా చేస్తున్నారని అందుకు చాలా అవకాశం ఉందని టాక్ వినిపించింది. అయితే ఇప్పుడు ఈ సీక్వెల్స్, రెండు భాగాలపై దర్శకుడు నీల్ క్లారిటీ ఇచ్చినట్టు తెలుస్తుంది. ఈ సినిమా రెండు భాగాలపై మాట్లాడుతూ రెండు సినిమాలాగే తీయాలని ప్లాన్ అయితే ఏమి లేదని అలాగే ఒకవేళ అలా ఉన్నట్టయితే మేమే ఖచ్చితంగా అనౌన్స్ చేస్తామని తెలిపారు. దీనితో సలార్ రెండు భాగాలపై అందరికీ ఒక క్లారిటీ వచ్చినట్టే అని చెప్పాలి.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989